Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 311 | హైదరాబాద్ | ఆదివారం, 27 సెప్టెంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR



ఏకాభిప్రాయంతోనే
'సర్' నిర్ణయాలు

- 'ఫారం-6'లో మార్పులను సుప్రీంకోర్టు సమర్థించింది
- నోటీసులు అందుకున్న వారు వ్యక్తిగత విచారణకు హాజరు కావాల్సిన అవసరం లేదు
- అవసరమైతే ఓటర్ల తరఫున కుటుంబ సభ్యులు హాజరు కావొచ్చు
- కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ
- సీఈసీ, ఎన్నికల కమిషనర్ల సమావేశం
- తాజా పరిణామాలపై చర్చ!

న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)పై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొనడంతోపాటు ఎన్నికల సంఘం సభ్యుల మధ్య విభేదాలు ఉన్నట్లువార్తలు వెలువడిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం శనివారం కీలక ప్రకటన చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ), ఇద్దరు కమిషనర్ల ఏకాభిప్రాయంతోనే 'సర్'కు సంబంధించిన అన్ని నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ విషయంలో -2వ పేజీలో



సీఈసీపై ఇండియా కూటమి
కీలక భేటీ..

- 30న ఢిల్లీలో విపక్ష కూటమి పార్టీల సమావేశం
- ఎస్ఐఆర్, ఎన్నికల సంఘంలోని విభేదాలపైనా చర్చ
- జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన నోటీసుకు విపక్షాల కసరత్తు
- జ్ఞానేశ్ కుమార్‌కు ఎన్నికల మ్యాచ్ ఫిక్సింగ్ బాధ్యత: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 (ప్రజాతీర్పు)

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలన్న డిమాండ్, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) అంశాలపై చర్చించేందుకు ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలు సెప్టెంబరు 30న న్యూఢిల్లీలో సమావేశం కానున్నాయి. కాంగ్రెస్ ప్రధాన -2వ పేజీలో



4 రోజులు అధిక ఉష్ణోగ్రతలే!

- ప్రత్యేక భారీ వర్ష హెచ్చరికలు లేవు
- అక్కడక్కడా జల్లులు, తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్: తీవ్ర వాయుగుండం ప్రభావంతో గత వారం తగ్గుముఖం పట్టిన ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. మేఘావృత పరిస్థితులు తగ్గడం, రాష్ట్రమంతటా పొడి వాతావరణం నెలకొంటుండడంతో ఉష్ణోగ్రతల తీవ్రత పెరుగుతోంది. ఫలితంగా రానున్న నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణం, అంతకంటే -2వ పేజీలో

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై
బీఆర్ఎస్ కసరత్తు

ఎన్‌రోల్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి: కేటీఆర్ ఆరు జిల్లాల నేతలతో వరుస సమావేశాలు



రాష్ట్రంలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. ఎన్నికలకు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు. ఆరు జిల్లాల నేతలతో దశలవారీగా సమావేశమవుతున్న ఆయన.. ఇందులో భాగంగా వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల నేతలతో విడివిడిగా భేటీ అయ్యారు.

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై వారికి దిశానిర్దేశం చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ అత్యంత కీలకమైన అంశమని కేటీఆర్ పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు విస్తృతంగా కృషి చేయాలని సూచించారు. ఎన్‌రోల్‌మెంట్‌కు సంబంధించి పార్టీ పరంగా అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు పలు సూచనలు చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయానికి పార్టీ యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండేలా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగులు, గ్రాడ్యుయేట్లను మోసం చేసిందన్న ఆగ్రహం వారిలో తీవ్రంగా ఉన్నదని కేటీఆర్ అన్నారు. చదువుకున్నవారు తమ సమస్యలతోపాటు తమ కుటుంబాలు, అన్నదాతలు, మహిళలు, యువత సహా రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలను గమనిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు ద్రోహం చేసిందన్న విషయాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదని అన్నారు. అయితే ఆ వ్యతిరేకత బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఓటుగా మారేలా ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పార్టీ నేతలకు సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా మరో రెండు రోజుల్లో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నేతలతో కేటీఆర్ సమావేశం కానున్నారు. ఆయా జిల్లాల నేతలతో విడివిడిగా భేటీ అయి ఎన్నికల కార్యాచరణపై చర్చించనున్నారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసేలా బాధ్యతలు, కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు. గత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్, ఖమ్మం, నల్లగొండ పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఈసారి పార్టీ ఎవరిని అభ్యర్థిగా నిలబెట్టినా విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అభ్యర్థి ఎవరైనా ఎన్నిక పార్టీ గుర్తుపైనే జరుగుతుందని, నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మన్మోహన్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి



ఆయన గౌరవార్థం దిల్లీలో విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలి
ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి వినతి
మన్మోహన్ విలువలకు నిలువెత్తు చిరునామా.. జస్టిస్ ఎన్.వి.రమణ

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ప్రజాతీర్పు)

రాయదుర్గం : 'సరళీకరణ.. ప్రపంచీకరణ.. ప్రైవేటీకరణ పేరుతో అద్భుత సంస్కరణలను అమలు చేసి భారతదేశాన్ని ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక శక్తిగా నిలబెట్టిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి. ఆయన ప్రవేశపెట్టిన చట్టాల ద్వారా దేశవ్యాప్తంగా సమకూరిన అభివృద్ధి ఫలాల తీరును తెలిపే ఒక విజ్ఞాన కేంద్రాన్ని.. మన్మోహన్ గౌరవార్థం దిల్లీలో ఏర్పాటు చేయాలి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. భారతరత్న ఇవ్వాలన్న ప్రతిపాదనను తమ పార్టీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీల అనుమతితో లోక్‌సభ, రాజ్యసభలలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ విప్రో కూడలిలో ఏర్పాటు చేసిన 14 అడుగుల మన్మోహన్‌సింగ్ విగ్రహాన్ని శనివారం సాయంత్రం ఆయన ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. మన్మోహన్ 94వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఆయన అమలు చేసిన సంస్కరణల -2వ పేజీలో

వచ్చే వర్షాకాలంలో
కాళేశ్వరం బ్యారేజీల్లో నీటి నిల్వ



- నవంబరు రెండోవారంలో పునరుద్ధరణ పనులు: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులను నవంబరు రెండో వారంలో ప్రారంభించనున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది వర్షాకాలానికి ముందే పనులు పూర్తిచేసి నీటిని నిల్వ చేసేందుకు సిద్ధం చేయనున్నట్లు స్పష్టంచేశారు. ఈ బ్యారేజీల పునరుద్ధరణ ప్రతిపాదనలపై ఉత్తమ్ తన క్యాంపు కార్యాలయంలో శనివారం శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. "మూడు బ్యారేజీలను పటిష్ఠం చేయడంపై దృష్టిసారించాం. వాటి -2వ పేజీలో



ఏఐతో తెలంగాణ టూరిజానికి కొత్త రూపు

- రూ.50 వేల కోట్ల పెట్టుబడులు.. 5 లక్షల ఉద్యోగాలే లక్ష్యం
- ఐటీ ఉద్యోగులకు ప్రత్యేకంగా 'టూరిజం కూపన్లు'
- ఆదివాసీల కోసం 'రివర్స్ టూరిజం'
- ప్రపంచ పర్యాటక దినోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి జూపల్లి

హైదరాబాద్, సెప్టెంబర్ 26: తెలంగాణను దేశంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా, అంతర్జాతీయ పర్యాటక పటంలో ప్రత్యేక స్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను విస్తృతంగా వినియోగించడంతోపాటు పీపీపీ విధానంలో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తామని చెప్పారు. తెలంగాణ టూరిజం పాలసీ 2025 - 30 ద్వారా -2వ పేజీలో

ఏకాభిప్రాయంతోనే 'సర్' నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

భేదాభిప్రాయాలేవీ లేవని పేర్కొంది. అలాగే ఓటర్ల నమోదుకు సంబంధించిన 'ఫారం--6'లో చేసిన మార్పులను సుప్రీంకోర్టు సమర్థించినట్లు స్పష్టంచేసింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నిర్ణయాలతో ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీ 10 నెలల్లో 14 సార్లు విభేదించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీ కేంద్ర కేబినెట్ సెక్రెటరీకి వేర్వేరుగా పంపిన లేఖలు డిప్యూటేషన్‌పై ఉన్న ఒక అధికారికి సంబంధించినవని ఎన్నికల సంఘం పేర్కొంది. ఆ లేఖలు విధానపరమైన లేదా ఐటీ విభాగానికి సంబంధించినవి కావని వివరణ ఇచ్చింది. సంస్థాగత చర్చల్లో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం కావడం సాధారణమేనని తెలియజేసింది. తమ ఆదేశాలకు పూర్తిగా చట్టపరమైన ఆమోదం ఉందని తేల్చిచెప్పింది.

ఆదేశాలను కచ్చితంగా పాటించాల్సిందే

ఎలక్షన్ కమిషన్‌లో పనిచేసే అధికారులు కమిషనర్ల నుంచి వచ్చే అన్ని ఆదేశాలనూ కచ్చితంగా పాటించాలని ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. అధికారుల విదేశీ పర్యటనల కోసం కమిషన్ అనుమతి తీసుకోవాలని తెలిపింది. శనివారం ఎన్నికల సంఘం సమావేశం జరిగింది. సీఈసీ, ఇద్దరు కమిషనర్లు హాజరయ్యారు. తాజా పరిణామాలపై వారు చర్చించినట్లు సమాచారం. అనంతరం ఎన్నికల సంఘం ప్రకటన విడుదల చేసింది.

అన్ని సమావేశాలకు ఎజెండాను ముందుగానే విడుదల చేయడం, మినిట్స్ జారీ చేయడం, అధికారులందరి వార్షిక పనితీరు మదింపు నివేదికలను నిర్దేశిత కాలపరిమితిలోగా, అంటే ప్రతి ఏడాది డిసెంబర్ 31లోగా పూర్తి చేయడం జరుగుతుందని వెల్లడించింది. ఐటీ విభాగంపై డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పర్యవేక్షణను ఎప్పుడూ ఉపసంహరించుకోలేదని పేర్కొంది. ఇకపై ఐటీ మాడ్యూల్స్, పోర్టల్స్‌కు సంబంధించిన అన్ని కొత్త కార్యక్రమాలపై కమిషన్ ఆమోదానికి ముందే కమిటీ ఆఫ్ ఆఫీసర్స్‌లో చర్చ జరుగుతుందని తెలియజేసింది.

తుది జాబితా ప్రచురణ తర్వాతే...

ఇటీవలి కాలంలో 'సర్'ప్రక్రియతో సహా అనేక నిర్ణయాలు ఏకాభిప్రాయంతో తీసుకున్నట్లు ఎన్నికల సంఘం వివరించింది. 30 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తించేలా 2025 జూన్ 24న జారీ చేసిన ఈ 'సర్'ఉత్తర్వు ఎన్నికల కమిషన్ ఏకగ్రీవ ఆమోదంతో వెలువడినట్లు తేల్చిచెప్పింది. 2026 మే 27న సుప్రీంకోర్టు దీనిని సమర్థించినట్లు పేర్కొంది. ఎన్నికల సంఘం ఏకగ్రీవ ఆమోదంతో 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన 'సర్'డ్యూల్ 2025 అక్టోబర్ 27న, అలాగే 19 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన షెడ్యూల్ 2026 మే 14న జారీ చేసినట్లు వెల్లడించింది. మూడో దశలోని మిగిలిన 12 రాష్ట్రాల్లో తుది జాబితా ప్రచురణ తర్వాతే ఓటర్ల సంఖ్యకు సంబంధించిన తుది గణాంకాలు తెలుస్తాయని ఉద్ఘాటించింది. 'సర్'కోసం ఫారం--6కు జతచేసిన డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సమరి?థంచినట్లు గుర్తుచేసింది.

ఓటర్ల జాబితా 'నిరంతర అప్‌డేషన్'

20 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో 'సర్'ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని ఎన్నికల సంఘం తెలిపింది. ఓటర్ల జాబితాలో పేరు లేనివారు, యువతీ యువకులు లేదా మొదటిసారి ఓటు వేసేవారితో సహా ఎవరైనా సరే 'నిరంతర అప్‌డేషన్'ప్రక్రియ ద్వారా తమ పేరును ఓటర్ల జాబితాలో చేర్చడానికి సంబంధిత ఎలక్టోరల్ రిజి?రస్టేషన్ ఆఫీసర్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఈఓలను ఆదేశించింది. ఓటర్ల నమోదు కోసం సీఈఓలు, డీఈఓలు, ఈఆర్ఓలు తక్షణమే ఒక ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తారని ప్రకటించింది. 'సర్'కు సంబంధించి నోటీసులు అందుకున్నవారి కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఓటర్ల ఫిర్యాదులను పరిష్కరిస్తామని పేర్కొంది. రాష్ట్ర స్థాయి ఎన్నికల అధికారుల నుంచి అందిన సూచనల ఆధారంగా ఈసీఐ పోర్టల్‌లో ఇప్పటికే పలు మార్పులు చేసినట్లు తెలియజేసింది. 'సర్'ప్రక్రియ విషయంలో క్షేత్రస్థాయి అధికారులకు అదనంగా ఏవైనా సౌకర్యాలు అవసరమైతే, వాటిని కూడా అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొంది. 'సర్'నోటీసులు అందుకున్న ఓటర్ల సౌలభ్యం కోసం ఢిల్లీ, మహారాష్ట్రలో గడువు తేదీలను పొడిగించడం, వారి ఇళ్ల వద్దకే వెళ్లి పత్రాలను సేకరించడం వంటి నిర్ణయాలను సైతం ఎన్నికల సంఘం ప్రకటించింది.

ఓటర్ల ఇంటికే బీఎల్ఓలు

'సర్' కింద నోటీసులు అందుకున్న వారు అసాధారణ సందర్భాల్లో తప్ప వ్యక్తిగత ంగా విచారణకు హాజరు కావాల్సిన అవసరం లేదని ఎన్నికల సంఘం సూచించింది. మ్యాపింగ్ లేకపోవడం లేదా తార్కిక వ్యత్యాసాల కారణంగా నోటీసు అందుకున్న వ్యక్తుల విషయంలో సంబంధిత పత్రాలను సేకరించడానికి బీఎల్ఓలు వారి ఇళ్లను సందర్శిస్తారని, తర్వాత ఈఆర్ఓల నిర్ణయం కోసం ఆ పత్రాలను ఈసీఐనెట్‌లో అప్‌లోడ్ చేస్తారని తెలిపింది.

నోటీసు అందుకున్న అటువంటి వ్యక్తులను విచారణ కోసం ఈఆర్ఓ/ఏఈఆర్ఓ కార్యాలయానికి పిలవాల్సిన అవసరం లేదని స్పష్టంచేసింది. కేవలం అసాధారణ పరిస్థితులలో మాత్రమే, ఈఆర్ఓ నిర్ణయం మేరకు విచారణను వీలైనంత వరకు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారని వెల్లడించింది. అవసరమైతే ఓటరు తరపున విచారణకు హాజరయ్యేందుకు కుటుంబంలోని ఏ వయోజన సభ్యుడికైనా అధికారం ఇవ్వొచ్చని ఎన్నికల సంఘం సూచించింది. కూలీలు, పేదలు, నిరాశ్రయుల కోసం ఓటరు సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసే బాధ్యత జిల్లా ఎన్నికల అధికారులపై ఉందని పేర్కొంది.

మన్మోహన్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

వల్లే ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మైక్రోసాఫ్ట్, విప్రో సహా పలు బహుళజాతి సంస్థలు తమ కార్యాలయాలను ప్రారంభించాయని, అమెరికన్ కాన్సులేట్ ఇక్కడి నుంచే కార్యకలాపాలను నిర్వహిస్తోందని తెలిపారు. జెన్-జీ, జెన్-అల్ఫా, జెన్-బీటా తరాలు ఆయన చరిత్ర తెలుసుకోవాలన్న లక్ష్యంతో ఆయనకు నివాళిగా రాష్ట్రానికి ఆర్థికంగా గుండె లాంటి ఈ ప్రాంతంలో విగ్రహ ఆవిష్కరణతో పాటు స్మారక ఉద్యానం ఏర్పాటు చేశామన్నారు.మన్మోహన్ హయాంలో ప్రవేశపెట్టిన సమాచార హక్కు, విద్యా హక్కు, ఉపాధి హామీ పథకాలు సంచలనాలు సృష్టించాయి. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి లభించింది. గిరిపుత్రులకు ఎంతో మేలు జరిగింది. 2013లో ప్రవేశపెట్టిన భూసేకరణ, పునరావాస చట్టం చరిత్రలో నిలిచిపోయింది. ఈ చట్టం రాకముందు ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయే వారికి మాత్రమే ప్రభుత్వం పరిహారం ఇచ్చేది. చట్టం వచ్చాక ముంపు గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ పరిహారం, పునరావసం లభించింది. విపక్షాలతో సైతం గొప్ప రాజనీతిజ్ఞుడిగా ప్రశంసలు అందుకున్న డాక్టర్ మన్మోహన్‌ను గౌరవించుకోవడం మన బాధ్యత. కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఆయన సేవలను గుర్తించాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా మన్మోహన్ సమస్యలు పరిష్కరించడంలో కొత్త పద్ధతులు అమలు చేశారని ప్రముఖ ఆర్థిక వేత్త మోహన్ గురుస్వామి అన్నారు. ప్రపంచం కీర్తించిన ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, గాంధీ, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జాయింట్ కమిషనర్ శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారు. మన్మోహన్ సింగ్ చేపట్టిన సంస్కరణల కారణంగానే భారత్ ప్రపంచంలోనే మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోంది. ఇందుకు బలమైన పునాది వేసింది ఆయనే. ఆర్థిక శాఖ కార్యదర్శి, ఆర్థిక మంత్రి, ప్రధానమంత్రిగా భిన్నమైన పాత్రలు పోషించారు. ఆయన చేపట్టిన సంస్కరణలే ప్రస్తుతం దేశాభివృద్ధికి కారణం. అణుశక్తి ఒప్పందాల ద్వారా ఇంధన కొరత రాకుండా చూశారు.

విలువలకు నిలువెత్తు చిరునామా..

ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని కాపాడిన ఎకనమిక్ ఫ్రీడం ఫైటర్ డా.మన్మోహన్‌సింగ్. ఆర్థికవేత్త నుంచి ప్రధాన మంత్రిగా వ్యవహరించిన ఆయన.. విలువలకు నిలువెత్తు చిరునామాగా నిలిచారు. నేను దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నప్పుడు, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్నప్పుడు డాక్టర్ మన్మోహన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపేందుకు ప్రయత్నిస్తే.. న్యాయమూర్తులు వ్యక్తిగతంగా కలవకూడదంటూ సున్నితంగా తిరస్కరించారు. ఇప్పుడు ఆయన విగ్రహావిష్కరణలో పాల్గొనే అవకాశం లభించింది. ఆయన విగ్రహం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు. కేంద్ర ఆర్థికమంత్రిగా ఉండి.. అస్సాం నుంచి రాజ్యసభకు పోటీ చేసినప్పుడు.. మన్మోహన్ స్థానికుడు కాదని కొందరు అక్కడి కోర్టులో పిటిషన్ వేశారు. కోర్టులో వాదించే లాయర్ల ఫీజు రూ.లక్షల్లో ఉంటుంది.. నా వల్ల కాదంటూ అప్పటి ప్రధాని పీవీకి చెప్పగా... ఆయన లా సెక్రటరీ డాక్టర్ పీసీ రావుకు అప్పగించారు. డాక్టర్ పీసీ రావు నన్ను పిలిచి మీరు ఏదైనా సహాయం చేయగలరా అని అడిగారు.

ఏఐతో తెలంగాణ టూరిజానికి కొత్త రూపు

(మొదటి పేజీ తరువాయి)

రూ.50 వేల కోట్ల పెట్టుబడులు రాబట్టి 5 లక్షల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యమన్నారు. శనివారం శిల్పారామంలోని సంప్రదాయ వేదికలో ప్రపంచ పర్యాటక దినోత్సవం - 2026 వేడుకలు నిర్వహించారు. 'డిజిటల్ అజెండా - ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పర్యాటక రంగానికి పునఃరూపకల్పన' అనే ఇతివృత్తంతో జరిగిన కార్యక్రమంలో భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. తెలంగాణ టూరిజం పాలసీ 2025- 30లో తొలుత రూ.15 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని జూపల్లి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశంతో ఇప్పుడు లక్ష్యాన్ని రూ.50 వేల కోట్లకు పెంచామని చెప్పారు. దీనివల్ల 5 లక్షల మందికి ఉపాధి కల్పించడంతోపాటు దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల రాకలో తెలంగాణను అగ్రశ్రేణి రాష్ట్రాల్లో నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. టూరిజం పాలసీ అమల్లోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రాష్ట్రానికి రూ.22,174 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. వీటిని కార్యరూపంలోకి తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ పెట్టుబడులతోపాటు ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ), ప్రైవేటు రంగ భాగస్వామ్యాన్ని విస్తరించి అంతర్జాతీయ ప్రమాణాలతో హోటళ్లు, రిసార్టులు, ఇతర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు 'టూరిజం కూపన్లు' అందించి వారాంతాల్లో తెలంగాణలోని ప్రకృతి, పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా ప్రోత్సహించాలని భట్టి, జూపల్లి వివరించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా రాష్ట్ర పర్యాటక రంగాన్ని పునర్‌వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని భట్టి విక్రమార్క అన్నారు. అనంతరం పునర్‌రూపకల్పన చేసిన తెలంగాణ టూరిజం వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. హైదరాబాద్‌లోని ప్రధాన పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు హాప్ -- ఆన్, హాప్ -- ఆఫ్ సేవలను కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పర్యాటక రంగంలో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు ఉన్నాయని.. గ్రామీణ, పర్యావరణ, సమాజ ఆధారిత పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా స్థానికులు అభివృద్ధిలో భాగస్వాములవుతారని మంత్రి జూపల్లి అన్నారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఆన్‌లైన్ హోమ్‌స్టే రిజిస్ట్రేషన్ విధానం, కొత్త టూరిజం ట్రైలర్లు, ఏఆర్/వీఆర్ ఆధారిత ఇంటరాక్టివ్ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ప్రారంభించారు. తెలంగాణ పర్యాటక ప్రాంతాలపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్, 'మై తెలంగాణ, మై స్టోరీ, మై డెస్టినేషన్' వీడియో, పోస్టర్, ఎకో టూరిజం వీడియోను భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. పర్యాటక రంగంలో వినూత్న కార్యక్రమంగా 'రివర్స్ టూరిజం -- ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్'ను ప్రారంభించినట్లు జూపల్లి తెలిపారు. మంత్రి జూపల్లి సమక్షంలో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా(ఏఎస్ఐ) ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ పురావస్తు శాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.

కేటీఆర్ కోటను బద్దలు కొడతాం

- లక్ష మందితో సిరిసిల్లలో సభ
- రాజకీయ మార్పు తథ్యం
- ఫిరాయింపులపై కేటీఆర్‌ది ద్వంద్వ వైఖరి
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సభ ఏర్పాట్లు, జన సమీకరణపై కాంగ్రెస్ నేతలతో సమావేశం
- హాజరైన మంత్రులు అడ్లూరి, తుమ్మల



రాజన్న సిరిసిల్ల/సిరిసిల్ల, సెప్టెంబర్ 26: పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు మాజీ మంత్రి కేటీఆర్‌కు లేదని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు(వీఅఅఆర్‌వతీ ణబఎఎఅశ్రీశ్రీఖ ూతీఅఎఖ్ణుతీ ఢీుఎబ) అన్నారు. ఈ నెల 30న లక్ష మందితో -సిరిసిల్లలో సభ నిర్వహిస్తామని, ఈ సభతో రాజకీయ మార్పు తథ్య మని పేర్కొన్నారు. ఈ నెల 30న సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించనున్న సభ ఏర్పాట్లు, జన సమీకరణపై శనివారం సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు.జాతీయ కాంగ్రెస్‌మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయరమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 2014లో కాంగ్రెస్ పార్టీ నుంచి 18 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే, వారిలో 13 మందిని బీఆర్ఎస్‌లో చేర్చుకుని పదవులు ఇచ్చారని పేర్కొన్నారు. అలాంటి కేటీఆర్ ఇప్పుడు పార్టీ ఫిరాయింపుల గురిం చి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.సిరిసిల్ల నియోజ కవర్గంలో నాయకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో పలువురు కేటీఆర్ నాయకత్వంతో విభేదించి తిరిగి కాంగ్రెస్‌లో చేరారని తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో ముంపు గ్రామాల ప్రజలకి చ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు ఇతర నేతలు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.వేములవాడ నియోజకవర్గ పోరాట స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఎం సభకు పెద్ద సంఖ్యలో ప్రజలను సమీ కరించాలని సూచించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మంత్రి అడ్లూరి మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో యువరాజుగా పిలవబడే కేటీఆర్ కోటను బద్దలు కొట్టి సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. 1989 నుంచి సిరిసిల్లలో కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలవకపోయినా కార్యకర్తలు పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సేవలు పొందండి

సీఎం సభను విజయవంతం చేయాలి..

ఈ నెల 30న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్, వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సమావేశం నిర్వహించారు.ఈ నెల 30న సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్ల జిల్లా కేంద్రానికి రాను న్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వచ్చేది మా సర్కారే

- సర్వేలన్నీ మళ్లీ కేసీఆరే సీఎం అంటున్నయ్: కేటీఆర్
- రేవంత్‌రెడ్డి నిజాయితీ గల మోసగాడు
- అన్నవస్త్రానికి పోతే.. ఉన్న వస్త్రం పోతదని ముందే చెప్పినం
- హామీల్లో ఒక్కటీ కాంగ్రెస్ నెరవేర్చలేదని విమర్శ

హైదరాబాద్, సెప్టెంబర్ 26 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో (ూంంవఎఎశ్రీఎ వశ్రీవషిఅశీఅం)బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. సర్వేలన్నీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని చెప్తున్నాయని పేర్కొన్నారు. పాలిచ్చే బర్రెను వదిలేసి తన్నే దున్నపోతును ప్రజలు తెచ్చుకున్నారని.. అధికారంలోకి వచ్చి మూడేండ్లు దగ్గరపడు తున్నా ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా కాంగ్రెస్ సరిగ్గా నెరవేర్చలేదని ఆయన విమర్శించారు.శనివారం తెలంగాణ భవన్‌లో మహబూబా బాద్ జిల్లా ఇనుగుర్తి నుంచి సత్తూరి యాదగిరి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు బీఆ ర్ఎస్‌లో చేరారు. వారికి కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మా ట్లాడారు. 'మోసగాళ్లనే ప్రజలు నమ్ముతారని రేవంత్‌రెడ్డి ముందే చెప్పారు. పాత రోజులు తెస్తానని చె ప్పిన ఆయన.. నిజంగానే పాత రోజులను తీసుకొచ్చారు. రేవంత్‌రెడ్డి నిజాయితీ గల మోసగాడు. పాలి చ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును ప్రజలు తెచ్చుకున్నారు. అన్న వస్త్రానికి పోతే.. ఉన్న వస్త్రం కూ డా పోతుందని ముందే చెప్పాం' అని వ్యాఖ్యానించారు. తెలంగాణ వార్తలు

ప్రజల గుండెల్లో కేసీఆర్..

ప్రజా తీర్పును గౌరవించి కాంగ్రెస్ ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని కేసీఆర్ దూరంగా ఉన్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేండ్లు దగ్గర కొస్తున్నా ఇప్పటికీ గల్లీ గల్లీలో కేసీఆర్ పాటలు వినిపిస్తున్నాయని కేటీఆర్ అన్నారు. 'ప్రజల గుండెల్లో కేసీఆర్ గూడుకట్టుకున్నారు. కోదాడ, సూర్యాపేట వరకు సాగునీరు అందించిన ఆయనను ప్రజలు గు ర్తు చేసుకుంటున్నారు' అని కేటీఆర్ తెలిపారు.రైతుబంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైం దని దుయ్యబట్టారు. 'కేసీఆర్ హయాంలో రైతులు నాట్లు వేసే సమయానికి రైతుబంధు డబ్బులు అందే వి. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టింది. 100 రోజుల్లోనే అన్ని హా మీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి న కాంగ్రెస్.. ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేదు' అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ వైఖరి ఏమిటో ప్రజలకు తెలియజేయడానికి రాబోయే ఎన్నికలు కీలకమని.. తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దోపిడీ, అవినీతి పాలనను మార్చే అధికారం ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. కాగా, సెప్టెంబర్ 28 నుంచి గ్రాడ్యుయేట్స్ అందరూ ఓటు నమోదు చేసుకోవాలని కేటీఆర్ సూచించారు.

సీఈసీపై ఇండియా కూటమి
కీలక భేటీ..

(మొదటి పేజీ తరువాయి)

కాస్త ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా సాధారణ ఉష్ణోగ్రతలే నమోదయ్యాయి. అంతకు ముం దు రోజు(శుక్రవారం)ఉష్ణోగ్రతలతో పోలిస్తే...1.5 డిగ్రీ సెల్సియస్ నుంచి 6 డిగ్రీ సెల్సియస్ మేర ఉష్ణోగ్రతలు పెరిగినట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ గణాంకాలు చెబుతు న్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 30 డిగ్రీల నుంచి 34.3 డిగ్రీల మేర గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న నాలుగు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 36డిగ్రీల నుంచి 38డిగ్రీల మేర నమోదు కావొచ్చని నిపుణులు చెబుతున్నారు. హైదరాబాద్‌లో 33 డిగ్రీ సెల్సియస్ నుంచి 36డిగ్రీ సెల్సియస్ మధ్య గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావొచ్చు. కాగా, నాలుగు రోజుల్లో నైరుతి రుతుపవనాల సీజన్ ముగుస్తుంది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతోంది. గుర్దాస్‌పూర్, చండీగఢ్, ముజఫర్‌నగర్, అలీగఢ్, ధోల్‌పూర్, ఉదయ్ పూర్, డిసా, నలియా నుంచి రుతుపవనాల ఉపసంహరణ కొనసాగుతోంది. అక్టోబర్ రెండో వారం కల్లా దేశవ్యాప్తంగా రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది. రానున్న నాలుగు రోజులకు తెలంగాణకు ప్రత్యేక భారీ వర్ష హెచ్చరికలు లేవని ఐఎండీ తెలిపింది. అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఆది, సోమ వారాల్లో రాష్ట్రంలో సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, ఆ తర్వాత గరిష్ట ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని వాతావరణ శాఖ అంచనాలు విడుదల చేసింది.

వచ్చే వర్షాకాలంలో కాళేశ్వరం బ్యారేజీల్లో నీటి నిల్వ

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించేందుకు అవసరమైన డిజైన్లను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ ప్రణాళికలో గ్రౌటింగ్ ద్వారా పునాదులను బలోపేతం చేయడం, స్టిల్లింగ్ బేసిన్లను పొడిగించడం, కొత్తగా కట్-ఆఫ్ వాల్స్ నిర్మించడం వంటి కీలక పనులు ఉన్నాయి. గోదావరి వరద ప్రవాహ వేగాన్ని నియంత్రించే ఏర్పాట్లలో.... గుర్తించిన లోపాలను సరిదిద్దుతాం. బ్యారేజీల పునాదుల స్థిరత్వాన్ని పెంచడం, పునాదుల కింద నీటి చొరబాటు లేకుండా అరికట్టేందుకు కీలకమైన పనులు చేపడతాం. జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ(ఎన్‌డీఎస్ఏ), ఇతర నిపుణుల కమిటీల సూచనలు, ప్రస్తుత నిర్మాణాలపై అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్నాం. అన్నింటినీ పరిశీలించి పునరుద్ధరణ ప్రణాళిక రూపొందించాం.

సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్

ప్రతిపాదిత డిజైన్లను పుణెలోని కేంద్ర జల, విద్యుత్ పరిశోధనా కేంద్రం(సీడబ్ల్యూపీఆర్ఎస్)లో కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ నమూనాల ద్వారా పరీక్షిస్తున్నాం. గోదావరిలో వివిధ స్థాయుల్లో వరద ప్రవాహం ఉన్నప్పుడు బ్యారేజీల వద్ద నీటి ప్రవాహ తీరు ఎలా ఉంటుంది... ప్రతిపాదించిన చర్యలు ఎంత సమర్థంగా పనిచేస్తాయి.. తదితరాలను ఈ పరీక్షల ద్వారా నిర్ధారిస్తారు. ఖరారు చేసిన డిజైన్లను అక్టోబరు 5న దిల్లీలోని కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలోని సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ఎదుట ఉంచుతాం" అని ఉత్తమ్ తెలిపారు. సీడబ్ల్యూసీ నిపుణుల కమిటీ.. పునరావాస డిజైన్లకు తగిన సూచనలు, సిఫార్సులు చేయడంతోపాటు సాంకేతిక అనుమతులు జారీ చేస్తుందని మంత్రి తెలిపారు. ఆ వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను ఏకకాలంలో పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి: కలెక్టర్ అంకిత్

- భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 26



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని భద్రాది కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. శనివారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. 1940--44 మధ్య కాలంలో విస్నూర్‌లో దేశ్‌ముఖ్‌లు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా పోరాడారని, తెలంగాణ రైతాంగ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి మహిళల్లో స్ఫూర్తిని నింపారని పేర్కొన్నారు. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడంతో పాటు, వారి ఆశయాలకు అనుగుణంగా సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లి ఆమె ఆశయాల సాధనకు కృషి చేయాలని అన్నారు. ఐలమ్మ పోరాటాలు, ఆశయాలను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పి. విజయలక్ష్మి, జిల్లా అధికారులు, బీసీ సంఘాల నాయకులు నేరెళ్ల రమేష్, అజిత్ కుమార్, కే వంశీ, పి కొండల్, పి శంకర్, ఎన్ మల్లయ్య, కనాతాల వసంతరావు ఎన్ మోహన్ రావు, కొదుమూరి సత్యనారాయణ, జి సత్యనారాయణ తదితరులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాంలు, బెల్టుల పంపిణీ

మల్లంపల్లి సెప్టెంబర్ 25 (ప్రజా తీర్పు ప్రతినిధి)



మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు గుత్తూరు తండా సర్పంచ్ బానోతు రాజు నాయక్ యూనిఫాంలు, పాఠశాల బెల్టులను పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన యూనిఫాంలు, బెల్టులను అందించడంతో పాఠశాల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు రాజు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యలో ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ములుగుకు కొత్త న్యాయస్థానం మంజూరు

- రాష్ట్రవ్యాప్తంగా 200 కొత్త న్యాయస్థానాలకు ప్రభుత్వం అనుమతి

ములుగు సెప్టెంబర్ 25 (ప్రజా తీర్పు ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్రంలో న్యాయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 200 కొత్త అదనపు జూనియర్ సివిల్ న్యాయస్థానాల ఏర్పాటుకు అనుమతి మంజూరు చేసింది. ఈ మేరకు న్యాయశాఖ జీవో నంబర్ 59, తేదీ 24-09-2026న ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కొత్త న్యాయస్థానాలు ఏర్పాటు కానుండగా, ములుగు జిల్లా కేంద్రానికి ఒక కొత్త న్యాయస్థానం కేటాయించారు. ములుగులో కొత్త న్యాయస్థానం ఏర్పాటుతో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి మరింత అవకాశం కలగడంతో పాటు ప్రజలకు న్యాయ సేవలు అందుబాటులోకి రానున్నాయి. కొత్త న్యాయస్థానాలకు అవసరమైన సిబ్బంది, భవనాలు, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన తదుపరి ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా మేడ్చల్--మల్కాజిగిరికి 19, రంగారెడ్డికి 18 న్యాయస్థానాలు కేటాయించగా, హన్మకొండకు 6, వరంగల్‌కు 4, మహబూబాబాద్‌కు 3 న్యాయస్థానాలు కేటాయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



జగన్ కుటుంబానికి చేయూతనందించిన మిత్ర బృందం

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) సెప్టెంబర్ 26:

అప్పుల బాధ తట్టుకోలేక ఇటీవలే ఆత్మహత్య చేసుకున్న జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు సింహాచలం జగన్ కుటుంబాన్ని ఆయన తో కలిసి విద్యనభ్యసించిన 1992-93 ఎస్ ఎస్ సి మిత్రులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. జగన్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మిత్ర బృందమంతా కలిసి పోగుచేసిన రూ. 30,000/- ఆర్థిక సహాయాన్ని జగన్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగన్ మిత్ర బృందంలోని పోలోజు శ్రీనివాస్, గంగాధరి శేఖర్, దాసరి భూమయ్య, తిరుమల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆదేశాల మేరకు...

- మండలం లోని వివిధ గ్రామాల లబ్ధి దారులకు...
- సియంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన బాలగాని శ్రీనివాస్ గౌడ్...

కురవి సెప్టెంబర్ 26(ప్రజా తీర్పు విలేఖరి)

డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డా.రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు కురవి మండలం లోని వివిధ గ్రామాల లబ్దిదారులకు మరియు మోదుగుల గూడెం గ్రామంలో ఇద్దరికీ సియంఆర్ఎఫ్ చెక్కులను మోదుగుల గూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాగాని శ్రీనివాస్ గౌడ్ అందజేయడం జరిగింది.గత రెండున్నర సంవత్సరాల నుండి అభివృద్ధి పనులు చేస్తూ,నిరుపేద కుటుంబాలకు ఆసరాగా పనికి వచ్చే ఈ సి యం ఆర్ ఎఫ్ చెక్కులు లబ్ధి దారులకు ఎంతో సహాయం చేస్తాయని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోదుగుల గూడెం గ్రామ సర్పంచ్ చింతమల్ల ప్రవీణ్ కుమార్,ఉపసర్పంచ్ దయ్యాల శ్రీధర్,వార్డు సభ్యులు, మోదుగుల గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అనబత్తుల ఉపేందర్,గ్రామ కార్యదర్శులు,రజక సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నూరి వెంకన్న,యూత్ ఉపాధ్యక్షులు కందిపాటి వీరన్న,కురవి మండల యూత్ ఉపాధ్యక్షులు కొర్ని అనిల్,నాయకులు కందిపాటి బాబు,సియంఆర్ ఎఫ్ లబ్దిదారులు కుంట వెంకన్న,చింతల సామ్రాజ్యం,యూత్ నాయకులు రాసాల లింగన్న, కార్తీక్, మండలం లోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్ లు గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి సమాజానికి ఆదర్శం...

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 26.

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా జగిత్యాల చింతకుంట వద్ద జగిత్యాల పట్టణ ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గారు. మాట్లాడుతూ చాకలి ఐలమ్మ మహిళలలో నింపిన స్ఫూర్తి చాలా గొప్పది. తెలంగాణ మహిళ విశ్వ విద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టడం జరిగింది. అణగారిన వర్గాలకు విద్య తోనే సమాజం లో గుర్తింపు సాధ్యం అని,మహిళా విశ్వ విద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టడం జరిగింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం. 200 కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నాయని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కి కృషి చేస్తా అని, ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డి సి సి అధ్యక్షులు గాజంగి నందయ్య,కమిషనర్ సత్య ప్రణవ్, చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,కాంగ్రెస్ సెక్రటరీ బండ శంకర్,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ ఖఎఇ చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి,దామోదర్ రావు, కౌన్సిలర్ లు పంబాల సుజాత రాము, బొల్లరపు స్వప్న గిరీదర్ ,బడుగు పద్మ రాజేందర్, జ్ఞానేశ్వర్, దుమాల రాజ్ కుమార్ ,పిట్ట ధర్మరాజు,చీటి లక్ష్మీ నారాయణ ,శ్రీనివాస్, ఆయుబ్ ఖాన్, అఫ్రోజ్,కూతురు శేఖర్,రజక సంఘం అధ్యక్షులు పోషాలు ,కార్యదర్శి లక్ష్మీ నారాయణ ఉప అధ్యక్షులు పెద్దింటి లక్ష్మణ్ కోశాధికారి లక్ష్మీ నారాయణ నాయకులు పెద్దింటి రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయదుర్గా మైసమ్మ ఆలయంలో వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

(వినోద్, ప్రజా తీర్పు,నేరెడ్మేట్ మేడ్చల్) సెప్టెంబర్ 26



నేరెడ్మేట్, ఆర్ కె పురం లోని విజయదుర్గా మైసమ్మ దేవాలయంలో 'జైశ్రీరామ్ యూత్ అసోసియేషన్' ఆధ్వర్యంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకలో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తిశ్రద్ధలతో వ్రతాలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, ప్రముఖులు శ్రీనివాస్ యాదవ్, మోహన్ యాదవ్, భాస్కర్ యాదవ్, సతీష్ రావు, రవి యాదవ్, రమేష్ యాదవ్, తడక జగదీశ్వర్ గుప్తాతో పాటు అనేక మంది భక్తులు విశేషంగా పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు పూర్తయిన అనంతరం భక్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు, ప్రజా సంక్షేమం కోరి ఈ పూజా కార్యక్రమాన్ని తలపెట్టినట్లు తెలిపారు.



సమిష్టి కృషి దాయకం... గణేశ నిమజ్జనోత్సవం...

- జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్
- క్షేత్ర స్థాయిలో కష్టపడి విధులు నిర్వర్తించిన అదికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 26.

ఈ నెల 14వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లాలో 3500 పైగా గణేష్ మండపాల నుండి విగ్రహాలు శాంతియుత వాతావరణంలో నిమజ్జనం చేయబడ్డాయిని నిమజ్జన ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, ఆరోగ్యశాఖలు సిబ్బంది సహకారంతో సమన్వయంగా పనిచేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని ఎస్పీ గారు అన్నారు. గడిచిన 11 రోజులపాటు 24 గంటలు పని చేసిన పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు. అదేవిధంగా నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్స, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సక్రమంగా విధులు నిర్వర్తించి తమ వంతు పాత్ర పూర్తి చేసినందుకు అభినందనలు తెలియజేశారు.జిల్లా ప్రజలు, మండపాల నిర్వాహకుల సహకారం వల్ల గణేష్ ఉత్సవాలు,నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ సాఫీగా ముగిసిందని ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో జరిగే పండుగలను ఇదే స్ఫూర్తితో జరుపుకోవాలని కోరారు.

చాకలి ఐలమ్మ ఆశయాలు స్ఫూర్తిదాయకం

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26, ప్రజా తీర్పు



115 డివిజన్ కైతులాపూర్ లోని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా కైతుల్లాపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో, ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఘనంగా నివాళులర్పించారు..ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు..ఈ సందర్భంగా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి మాట్లాడుతూ, తెలంగాణలో సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శప్రాయమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, స్థానిక నాయకులు, సంతోష్ చారి, జగన్ సుదర్శన్ కిరణ్ పాల్గొన్నారు..

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 26 (ప్రజాతీర్పు)



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాయిబాబా కమాన్ వద్ద ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట సిఐ వెంకటేష్, మేజర్ పంచాయతీ సర్పంచ్ నర్సింలు మండల సర్పంచ్ల ఫోరం కన్వీనర్ నర్సయ్య , రాజకీయనాయకులతో పాటు రజక సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐలమ్మ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ నాటి నిజాం, రజాకార్ల దౌర్జన్యాలకు వీరోచిత పోరాట పటిమను ప్రదర్శించి,ధైర్యంగా పోరాడిన వీరవనిత అని కొనియాడారు. తన పొలంలోని వరి పంటను జాగీర్దారులు అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించినప్పుడు రోకలిబండతో వారిని ఎదిరించి అడ్డుకున్న ధైర్యసాహసాలకు ఐలమ్మ పోరాటం ప్రతీకగా నిలిచిందన్నారు. చాకలి ఐలమ్మ సేవలను ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తోందని నాయకులు పేర్కొన్నారు. మహిళా హక్కుల కమిషన్‌లో ఐలమ్మ వారసులకు సభ్యురాలిగా అవకాశం కల్పించడం, మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వంటి చర్యలు ఆమె పోరాటానికి లభిస్తున్న గుర్తింపుగా పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు ప్రజల హక్కుల కోసం పోరాడిన కొమరం భీమ్, దొడ్డి కొమురయ్య, సర్వాయి పాపన్నగౌడ్ వంటి మహనీయుల సేవలను కూడా ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తోందన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా సిఐ వెంకటేష్ ను రజక సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అందె సుభాష్, నాయకులు గుండాటి రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసిచీటీ లక్ష్మణరావు, సద్దిలక్ష్మారెడ్డి, ఖానాపురం లక్ష్మణ్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి, వెంకట్‌రెడ్డి, బండారి బాల్‌రెడ్డి మజీద్, రజక సంఘం నాయకులు దొమ్మాటి దేవయ్య, కంచర్ల పరుశరాములు, రాములు, అంజయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 30న కొత్త కలెక్టరేట్ ప్రారంభం

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం.. ఏర్పాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) సెప్టెంబర్ 26

కరీంనగర్‌లో నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవం, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌కు ఘనంగా అలంకరణ

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన ప్రవేశ ద్వారం, భవన ప్రాంగణాన్ని అందంగా అలంకరించాలని మంత్రి అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి పండుగ వాతావరణం కనిపించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టరేట్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.

భద్రత, ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఏర్పాట్ల



పరిశీలన

సమీక్ష అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగ సభ ఏర్పాట్లు, నూతన కలెక్టర్ ఛాంబర్, సమావేశ మందిరం తదితర ప్రాంతాలను మంత్రి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటించే అన్ని ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉండాలని అధికారులకు సూచించారు.

హెలిప్యాడ్ ఏర్పాట్ల పరిశీలన

ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా కరీంనగర్‌కు చేరుకోనున్న నేపథ్యంలో నూతనంగా నిర్మించిన హెలిప్యాడ్‌ను కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. హెలికాప్టర్ ల్యాండింగ్, భద్రత, ఇతర ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెలికాప్టర్ ద్వారా కరీంనగర్‌కు చేరుకున్న అనంతరం నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం జిల్లా అధికారులతో సమావేశమై జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.



వీరనారి చాకలి ఐలమ్మ జయంతి నివాళులర్పించిన ఎమ్మెల్సీ ఎల్. రమణ

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 26.

తెలంగాణ సాయుధ పోరాట యోధులు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకను శనివారం అసెంబ్లీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్, శాసనమండలి చైర్మన్, సహచర శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఇతర ప్రభుత్వ ఉన్నత అధికారులతో కలసి శాసనమండలి సభ్యులు, బిఆర్ఎస్ఎల్పి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎల్. రమణ పాల్గొని నివాళులర్పించారు.



మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి...

కురవి సెప్టెంబర్ 26(ప్రజా తీర్పు విలేఖరి)

మండల కేంద్రంలో గల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ఆహ్వానం మేరకు పాఠశాల ఆవరణలో కావలసిన నీడనిచ్చే మొక్కలను పర్యావరణ ప్రేమికుడు పేర్ల గణేష్ ముదిరాజ్ తీసుకువచ్చి నాటడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ ఎల్నినో, అతివృష్టి, అనావృష్టి అధిక ఉష్ణోగ్రతలకు మరియు పర్యావరణ కాలుష్యం వాతావరణంలో తీవ్రమైన మార్పులకు కాలుష్యమే ప్రధాన కారణమని,నివారణకు ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని ఈ సందర్భంగా తెలియజేశారు.మొక్కలు నాటిన పేర్ల గణేష్ ముదిరాజ్ కు ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందిని వెంటనే నియమించాలి

- సి పి యం మండల నాయకులు గంధసిరి శ్రీనివాస్ డిమాండ్
- డాక్టర్ కి సి పి యం నాయకులు వినతి పత్రం అందజేశారు

కురవి సెప్టెంబర్ 26(ప్రజా తీర్పు విలేఖరి)



మండల కేంద్రము లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే వారికి మంచి వైద్యం అందించాలని, అలాగే నేరేడ పి హెచ్ సి భవనం శిథిలావస్థలో ఉంది,కాబట్టి కొత్తగా నియమించాలని సిపిఎం కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డాక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం కురవి మండల కార్యదర్శి పిట్టల వెంకన్న మాట్లాడుతూ... కురవి మండలం లోని కురవి,బలపాల ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యాన్ని పేదలకు అందించాలని మండలంలోని అన్ని గ్రామాలకు మంచి బిల్డింగులు ఏర్పాటు చేయాలని డాక్టర్ల ను ఏఎన్ఎం లను ఖాళీగా ఉన్న చోట నియమించాలని షుగర్,బీపీ లు చెక్ చేసి మంచి మెడిసిన్ (మందులు)ఇవ్వాలని పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కురవి మండల నాయకులు నల్లపు సుధాకర్,గంధసిరి శ్రీనివాస్, కడియం సత్యం, పోతుగంటి మల్లయ్య,మాలోతు కిషన్, కట్ల కృష్ణయ్య,మత్స కార్మిక సంఘం నాయకులు పిట్టల దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సీపీఎం మద్దతు

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబరు 26

సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో బ్యాంకు ఉద్యోగులు, అధికారులు చేపట్టనున్న మూడు రోజుల దేశవ్యాప్త సమ్మెకు సీపీఎం మంచిర్యాల జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దాగం రాజారాం మాట్లాడుతూ.. వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని, పీఎల్ఐ పథకం అమలులో ఏకపక్ష ధోరణిని విరమించాలని, 12వ వేతన ఒప్పందంలోని పెండింగ్ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2023లో ఐబీఏ--యూఎఫ్‌బీయూ మధ్య ఐదు రోజుల పని విధానంపై అవగాహన కుదిరినా, కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఆమోదం రాకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వ బ్యాంకింగ్ రంగ పరిరక్షణకు ఉద్యోగుల సమ్మెకు కార్మిక వర్గం అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వేల్పుల శంకర్, బొల్లం రాజేశం పాల్గొన్నారు.




చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ..

జమ్మికుంట సెప్టెంబర్ 26 ప్రజాతీర్పు

జమ్మికుంట పట్టణ పరిధిలో చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వనికి వారి పక్షాన రజక సంఘం కుటుంబసభ్యుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ వీరనారి చాకలి ఐలమ్మ భూమి కోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అలాంటి వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి,వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్స్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆర్ ఐ భాస్కర్,ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్,వార్డు ఆఫీసర్స్, కార్యాలయ సిబ్బంది, రజక సంఘం అధ్యక్షులు వరంగంటి సదానందం బూరుగుపల్లి రాము, గంగారపు శ్రీకాంత్ రజక సంఘం నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సత్తిరెడ్డి కాలనీ రోడ్ నెంబర్ 01లో ఘనంగా వినాయక శోభాయాత్ర

మేడిపల్లి, సెప్టెంబర్ 26 (ప్రజాతీర్పు):

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని సత్తి రెడ్డి కాలనీ రోడ్ నెంబర్ 01, లో మన గల్లి గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు జడిగే మహేందర్ యాదవ్, భూక్యా సుమన్, రాసాలా వెంకటేష్, గుర్రాల వెంకటేష్, సీనియర్ నాయకులు తోటకూర శ్రీశైలం యాదవ్, వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొని గణనాయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్కంఠ భరితంగా, హుషారుగా సాగిన లడ్డు వేలం పాటలో 71,000/- రూపాయలకు మహాగణపతి లడ్డూను నవీన్ గౌడ్ కుటుంబ సభ్యులు, కలశం 6000/- రూపాయలకు కిషన్ కుటుంబం, స్వామి వారి పంచె నవీన్ గౌడ్ కుటుంబం, కాసుల హారం పాక ఆనంద్ వేలం పాటలో దక్కించుకున్నారు. వీరికి ముఖ్య అతిథులు స్వామివారి ప్రసాదాలను అందించారు. వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, మహిళల కోలాటాలు, కుంకుమార్చన, దీపోత్సవం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి కమిటీ సభ్యులు, కాలనీవాసులు అత్యంత వైభవంగా వినాయక శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన గల్లీ గణేష్ అసోసియేషన్ సభ్యులు కిషన్, తిరుపతి, వెంకటేశ్వర్లు, మహేందర్, రాకేష్, పాక గణేష్, నర్సింగ్, నాగరాజు, నవీన్, ఆనంద్, సంతోష్, సతీష్, మల్లారెడ్డి, తిరుపతి, పవన్, నరేందర్, వర్షిత్, సహర్ష, రోషన్,కృష్ణ చారి, కాలనీవాసులుపాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జా ఆరోపణలు

- దీనిలో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల హస్తం ఉన్నట్టు సమాచారం
- వీరు కలెక్టరేట్లో పనిచేసే సమయంలో పట్టాదారు పాసుబుక్కుల మంజూరులో అవకతవకలకు పాల్పడినట్టు సమాచారం
- ప్రతిఫలంగా 60 లక్షల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు
- ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉంది
- ఆరోపణలు నిజమైన తేలితే క్రిమినల్ చర్యల కు అవకాశం

ములుగు సెప్టెంబర్ 26 (ప్రజా తీర్పు ప్రతినిధి)



ములుగు జిల్లా ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని 267/1 సర్వే నెంబర్ తో టిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కలదు దీనికి అనుకొని సుమారు 6- 7 గుంటల ప్రభుత్వ భూమి కలదు. దీనికి ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 266/ఎ/ఆ పేరుతో మూర్తుల రవికుమార్ ఎ/శి గురువారెడ్డి అనే వ్యక్తి కి ఒక ఎకరం భూమి కలదు. దీనిలో 11 గుంటలు విక్రయించగా 29 గుంటల భూమి కలదు ఇదే సర్వే నంబర్లో సొంతంగా 12 గంటల మట్టిరోడ్డు పోయగ అట్టి రికార్డును రెవెన్యూ రికార్డులో నుండి తొలగించ బడనందున పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలంలో హద్దులు మార్చి ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని ఆరోపణలు వస్తున్నాయి.పక్కనే ఉన్న ములుగు శివారులోని 1256 సర్వే నెంబర్ లో ఇద్దరు పట్టేదారుల మధ్య పాస్బుక్కుల మంజూరు కొరకు ఎమ్మార్వో ఇద్దరికీ పాసుబుక్కుల మంజూరు కొరకు సిఫారసు చేయగా ఆ తదుపరి ఆర్డీవో ప్రొసీడింగ్ లో ఇద్దరికీ కూడా నివాస గృహాల స్థలం అయినందున పాస్ బుక్ మంజూరు కాదు అని ప్రొసీడింగ్ 22.08.2022 =ణూ ఇచ్చినట్టు సమాచారం . తదుపరి ములుగు జిల్లా కలెక్టర్ ఆఫీసులో పనిచేసే ఇద్దరు ఉద్యోగులు మూర్తుల రవికుమార్ , గురువారెడ్డి తో సంప్రదింపులు జరిపి ఒకరికి పట్టేదారు పాసుబుక్కు వచ్చేలా మరొకరికి రాకుండా వివాదాన్ని సృష్టించినట్టు సమాచారం ప్రతిఫలంగా వారం వ్యవధిలో 01.09.2022 నాడు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల బినామీల పేర్లపై హద్దులను 267/1 ప్రభుత్వ భూమిలోకి మార్చి 266 /ఆ/1 గా పట్టా డాక్యుమెంట్లు సృష్టించి (రెవెన్యూ మున్సిపల్) అధికారులను తప్పుదోవ పట్టించి మూడు రేకుల షెడ్డులను నిర్మించి మూడు ఇంటి నెంబర్లు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులక బినామీలు కుటుంబ సభ్యుల పేర్లపై 5-160/5/1/ఘ,5-160/5/1/ఎ,5-160/5/1/ఇ పొందినట్టు సమాచారం గతంలో కూడా మూర్తుల గురువారెడ్డి రవికుమార్ పై భూకబ్జా ఆరోపణలు ఉన్నాయని . ఇట్టి విషయాలపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని ప్రజలు కొరుతున్నారు ఇట్టి విషయాలపై ములుగు తహసిల్దార్ విజయభాస్కర్ ని వివరణ కోరగా ములుగు జిల్లా కేంద్రంలోని ములుగు మున్సిపాలిటీ పరిధిలో 267/1 ప్రభుత్వ భూమి కలదు, దీని వెనుక భాగంలో కూడా మా ప్రభుత్వానికి సంబంధించిన కొంత భూమి ఉన్నట్లు ఎమ్మార్వో చెప్పడం జరిగింది దీనికి బౌండరీ డిమార్కేషన్ చేసిన పిదప ఆరోపణలు నిజమని తేలితే నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలను తొలగిస్తామని మరియు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు అదేవిధంగా ప్రభుత్వ ఆస్తిని ప్రజా ప్రయోజన అవసరాల రీత్యా ఉపయోగపడేలా చేస్తామని ములుగు తహసిల్దార్ చెప్పినారు



బాలింతలు నాణ్యమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలి

- ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎం. అండాలు

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) సెప్టెంబర్ 26:

బాలింతలు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎం. అండాలు సూచించారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అంబారిపేట అంగన్ వాడీ కేంద్రం-1 లో శనివారం పోషణ పక్వాడ్ (జాతీయ పోషణ వారోత్సవాలు) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అండాలు మాట్లాడుతూ తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని, అంగన్ వాడి కేంద్రాల్లో అందించే పప్పు దినుసులు, ఆకుకూరలు, పోషక పదార్థాలను బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలకు బాలామృతం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్తలు ఎండి. జహేదా, గౌరీమణి, ఆశా వర్కర్ లు జె. లక్ష్మి, జి. విజయ, పూర్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు కె.మమత, ఆయాలు జె. అంజలి, ఎ. స్వప్న, పాఠశాల ఉపాధ్యాయ బృందం, బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు బీమా సదుపాయాన్ని కల్పించడం హర్షణీయం

- గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జంగ మహేందర్ యాదవ్

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) సెప్టెంబర్ 26:



పాడి రైతులు, గొర్రెలు, మేకల పెంపకందారులను ప్రోత్సహించేందుకు పశుసంపదకు బీమా సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ధర్మారం మండల అధ్యక్షుడు జంగ మహేందర్ యాదవ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా (ూ×జ) ద్వారా ఈ బీమా పథకాన్ని అమలు చేయడం వల్ల గొర్రెలు, మేకలు, పాడి పశువుల పెంపకందారులకు ఆర్థికంగా నష్టపోకుండా ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. పశు పోషకులు, గొర్రెల మేకల పెంపకం దారులు ఈ బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొత్తం బీమా ప్రీమియంలో 85 శాతం సంస్థ భరించగా, 15 శాతం లబ్ధిదారుడు చెల్లించాల్సి మహేందర్ యాదవ్ తెలిపారు. గొర్రెలు, మేకలు విషపూరితమైన ఆహారం తిని మరణించడం, వివిధ రోగాల బారిన పడి మృతి చెందడం వంటి అనేక కారణాలతో పెంపకందారులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇలాంటి ప్రమాద సంఘటనలు సంభవించినప్పుడు బీమా సౌకర్యం ద్వారా లబ్ధి పొందవచ్చునని మహేందర్ యాదవ్ తెలిపారు.



ఎండపల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) సెప్టెంబర్ 26:

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో రజక సంఘం మండల శాఖ అధ్యక్షుడు నేరెళ్ల అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. భూమి కోసం,బుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాట పటిమను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు మెట్టు పెల్లి సాగర్,మైలారం సతీష్. గన్నేరువరం సతీష్, కాంపెల్లి సంపత్, కలకోట పోచయ్య, గన్నేరువరం రాయమల్లు, కట్కూరి సత్తయ్య,నేరెళ్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో ఆకట్టుకుంటున్న గుజరాత్ హ్యాండ్ క్రాఫ్ట్స్ ఉత్సవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబరు 26 (ప్రజా తీర్పు)



శిల్పారామం, మాదాపూర్ లో గుజరాత్ ప్రభుత్వ పరిశ్రమలు మరియు ఖనిజాల శాఖకు చెందిన ఇండస్ట్రియల్ ఎక్స్‌టెన్షన్ కాటేజ్ (ఇండెక్స్-ని) ఆధ్వర్యంలో లిఅక్టోబర్ 4 వరకులినిర్వహిస్తున్న గుజరాత్ హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఉత్సవ్ - 2026" నందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ ఉత్సవ్ లో అద్దాలతో తయారు చేసిన దాండియా లెహంగాలు, చీరలు, గృహ అలంకరణ వస్తువులు, ఆర్టిఫిషియల్ జ్యువెలరీ, పటోళా చీరలు, అజ్రాక్ బ్లాక్ ప్రింట్, వుడ్ వర్క్ మొదలైన ఎన్నో రకాల హస్తకళా ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి.సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం బెంగళూరు నుండి విచ్చేసిన శ్రీమతి పద్మశ్రీ బృందం భరతనాట్య ప్రదర్శనతో అలరించారు. గంగణపతిమ్, హిమగిరితనయే, కునిండాడో రంగ, మురుగన్ కౌతం, చంద్రచూడా, ఇన్నాళే, దశావతార, గజవదన అంశాలను పర్ణిక, పద్మశ్రీ, హిమనీ, శ్వేతా, తరిణి, చంద్ర, అవ్యధ, చిత్రా లు ప్రదర్శించి మెప్పించారు.

పట్టించుకోని ప్రభుత్వం.. పర్యాటక స్పాట్లు వెలవెల

చారిత్రక ప్రదేశాలు, పర్యాటక ప్రాంతాల్లో వసతుల కొరత.. నిలిచిపోయిన ఎలగందుల సౌండ్ అండ్ లైట్ షో

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) సెప్టెంబర్ 26



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యాటక రంగానికి అపారమైన అవకాశాలు ఉన్నప్పటికీ, అవసరమైన వసతులు, సంరక్షణ చర్యలు లేక పలు పర్యాటక ప్రాంతాలు వెలవెలబోతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చారిత్రక ప్రదేశాలు, ప్రకృతి అందాలు, జలాశయాలు ఉన్నప్పటికీ వాటిని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడంలో ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రేపు వరల్డ్ టూరిజం డే సందర్భంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాల పరిస్థితిపై చర్చ జరుగుతోంది. ఎలగందుల, మొలంగూరు, రామగిరి కోటలు వంటి చారిత్రక ప్రదేశాలతో పాటు మానేరు డ్యాం, మధ్య మానేరు, జింకల పార్కులు, తీగల వంతెన, రివర్‌ఫ్రంట్ వంటి ప్రాంతాలకు పర్యాటకులను ఆకర్షించే సామర్థ్యం ఉన్నప్పటికీ, అవసరమైన మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని పర్యాటక రంగానికి చెందిన వారు పేర్కొంటున్నారు.

ఎలగందుల సౌండ్ అండ్ లైట్ షో ఎక్కడ?

ఎలగందుల కోట చరిత్రను పర్యాటకులకు పరిచయం చేసేందుకు ఏర్పాటు చేసిన సౌండ్ అండ్ లైట్ షో నిలిచిపోవడం కూడా చర్చనీయాంశంగా మారింది. చారిత్రక ప్రదేశాల విశిష్టతను ప్రజలకు తెలియజేసే కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడంతో పర్యాటకులను మరింత ఆకర్షించే అవకాశం ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

వసతుల కొరతతో పర్యాటకులకు ఇబ్బందులు

పలు పర్యాటక ప్రాంతాల్లో పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే ప్రదేశాలు, పరిశుభ్రత, రహదారి సౌకర్యాలు, సమాచార బోర్డులు తదితర మౌలిక వసతులను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని పర్యాటకులు చెబుతున్నారు. కుటుంబాలతో వచ్చే సందర్శకులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంటే పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

అభివృద్ధి చేస్తే ఉపాధి అవకాశాలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చారిత్రక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తే స్థానికంగా పర్యాటక కార్యకలాపాలు పెరగడంతో పాటు చిన్న వ్యాపారాలు, హోటళ్లు, రవాణా, హస్తకళలు, స్థానిక ఉత్పత్తులకు మార్కెట్ వంటి రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. చారిత్రక కట్టడాల పరిరక్షణతో పాటు పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించి, నిరంతర నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. వరల్డ్ టూరిజం డే సందర్భంగా ప్రభుత్వం జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. పర్యాటక సామర్థ్యం ఉన్న ప్రాంతాలకు సరైన ప్రచారం, మెరుగైన వసతులు, నిరంతర నిర్వహణ తోడైతే ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోని ముఖ్యమైన పర్యాటక గమ్యస్థానాల్లో ఒకటిగా మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని పర్యాటక రంగానికి చెందిన వారు పేర్కొంటున్నారు.



కుళ్లిన పండ్లతో జ్యూస్.. పసిపిల్లల ప్రాణాలతో చెలగాటం

- పెద్ద హోటల్ పేరుకే.. లోపల పరిస్థితి దారుణం అంటూ బాధితుల ఆగ్రహం

సూరారం, సెప్టెంబర్ 26 ప్రజా తీర్పు



జ్యూస్ తాగేందుకు సూరారం లో ని రాఘవేందరా హోటల్‌కు వెళ్లిన ఓ కుటుంబానికి చేదు అనుభవం ఎదురైంది. ద్రాక్ష జ్యూస్ ఆర్డర్ చేయగా, కుళ్లిపోయి పాడైన ద్రాక్షను ఉపయోగించి జ్యూస్ తయారు చేసినట్లు గుర్తించిన ఓ బాలుడు వెంటనే విషయాన్ని తన తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో కుటుంబ సభ్యులు హోటల్ సిబ్బందిని నిలదీసి, కుళ్లిన పండ్లను చూపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. పసిపిల్లలు, చిన్నారులు సైతం ఇలాంటి జ్యూస్‌లు తాగే అవకాశం ఉండటంతో వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేరుకే పెద్ద హోటల్.. లోపల చూస్తే పరిస్థితి దారుణంగా ఉందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతమంది ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందో అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ఇటువంటి హోటళ్లపై అధికారులు తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

తెలంగాణ తెగువకు ప్రతీక చాకలి ఐలమ్మ

- భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన ధీరవనితకు ఘన నివాళులు

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) సెప్టెంబర్ 26



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన ధీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కరీంనగర్‌లో ఆమె విగ్రహానికి తెలంగాణ రక్షణ సేన నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్, కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అంకం శివరాణి, నగర పార్టీ అధ్యక్షుడు రంగరవేణి లక్ష్మణ్, జిల్లా సీనియర్ నాయకులు మ్యాకల తిరుపతి, శ్రీరాముల రమేష్, బశేట్టి కృష్ణవేణి, వంగల పవన్ తదితరులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సామాజిక, చారిత్రక పోరాట చరిత్రలో చెరగని ముద్ర వేసిన ధీరవనితగా పేర్కొన్నారు. అణచివేత, దోపిడీ, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఆమె చూపిన ధైర్యం, ఆత్మగౌరవ పోరాటం నేటి తరాలకు కూడా స్ఫూర్తిదాయకమని అన్నారు.

మహిళా లోకానికి స్ఫూర్తి

చాకలి ఐలమ్మ పోరాటం కేవలం ఒక వ్యక్తి లేదా ఒక వర్గానికి సంబంధించిన పోరాటం కాదని, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, హక్కుల కోసం సాగిన ప్రజా పోరాటానికి ప్రతీకగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు కూడా సామాజిక మార్పు కోసం ముందుండి పోరాడగలరని తన కార్యాచరణ ద్వారా ఆమె చాటిచెప్పారని అన్నారు. ఐలమ్మ ఆశయాలను, పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాయకులు పేర్కొన్నారు. ఆమె జయంతి సందర్భంగా ఆమె త్యాగాలను స్మరించుకోవడంతో పాటు సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జీవితం తెలంగాణ ప్రజల పోరాట చరిత్రలో ఒక స్ఫూర్తిదాయక అధ్యాయమని, ఆమె ధైర్యం, పట్టుదల, నిబద్ధత ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని నాయకులు అన్నారు.

శ్రీ కార్యసిద్ధి విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

- రూ.31 వేలకు బండ బీరప్ప కుటుంబ కైవసం
- భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన శోభాయాత్ర.

మేడిపల్లి, సెప్టెంబర్ 26.(ప్రజాతీర్పు)



బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో శ్రీ కార్యసిద్ధి విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాట భక్తుల్లో ఉత్సాహాన్ని నింపింది.గణేష్ లడ్డూను రూ.31,000 వేలకు బండ బీరప్ప కుటుంబ సభ్యులు వేలంలో దక్కించుకున్నారు. అనంతరం గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల కోలాహలం నిర్వహించారు.భక్తులు,యువత పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొని గణపతి నామస్మరణతో సందడి చేశారు.డప్పు వాయిద్యాలు,భక్తి గీతాల నడుమ సాగిన శోభాయాత్ర స్థానికంగా పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు శ్రీ కార్యసిద్ధి విఘ్నేశ్వర యూత్ సభ్యులు,కాలనీ ప్రజలు సహకరించారు.ఈ కార్యక్రమంలో మరాటి మల్లేష్,మరాటి మత్స్యగిరి, దయ్యాల అలివేలు, శ్రీ కార్యసిద్ధి విఘ్నేశ్వర యూత్ సభ్యులు జోగు నరేష్,మైల మల్లేష్, హనుమంతుల రాజు, బండ మహేందర్,తుప్పతి నరేష్,దయ్యాల సాయి,బండ రవీందర్, జోగు రమేష్,మరాటి చంద్ర ప్రసాద్,మరాటి యశ్వంత్, జెట్ట శివ,మరాటి సాయితేజ, భక్తులు యువత కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సంక్షేమం, సాధికారతకు ప్రత్యేక కార్యక్రమాలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్)
సెప్టెంబర్ 26



వయోవృద్ధుల సంక్షేమం, సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, సంక్షేమ శాఖ అధికారులతో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం--2026 ను పురస్కరించుకొని వయోవృద్ధుల సంక్షేమం, సాధికారత వారోత్సవాలు సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. వారోత్సవాలలో భాగంగా వయోవృద్ధుల ఆరోగ్యం, భద్రత, డిజిటల్ అవగాహన, సామాజిక అనుసంధానం, చట్టపరమైన హక్కులు, సంక్షేమం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 28న సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత, వయోవృద్ధులపై వేధింపుల నుంచి రక్షణపై అవగాహన, 29న తరతరాల మధ్య అనుబంధం, పరస్పర అభ్యాసం కార్యక్రమాలు, 30న చురుకైన వృద్ధాప్యం, ఆరోగ్య పరిరక్షణ, వాకథాన్, అక్టోబర్ 1న రాష్ట్ర, జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం--2007, నియమాలు--2011 ప్రకారం వయోవృద్ధులకు అందుబాటులో ఉన్న హక్కులు, రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, వయోవృద్ధులపై నిర్లక్ష్యం, వేధింపులు, ఇతర సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం, రక్షణకు సంబంధించిన హెల్ప్‌లైన్ నంబర్ 14567 కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని, పోలీస్ హెల్ప్‌లైన్ 100ను సంప్రదించవచ్చని తెలిపారు. వయోవృద్ధుల పట్ల కుటుంబ సభ్యులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ గౌరవం, భద్రత, సహకారం అందిస్తూ వారి సంతోషకరమైన, ఆరోగ్యకరమైన జీవనానికి తోడ్పడాలని తెలిపారు. శనివారం వృద్ధాప్య గృహాల కోసం సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో ఉచిత మెగా శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. వైద్య శిబిరంలో వయోవృద్ధులకు బి.పి., షుగర్, కంటి పరీక్షలు, ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించడం జరిగిందని, వయస్సుతో వచ్చే కీళ్ల నొప్పులు, మానసిక ఒత్తిడి, జ్ఞాపకశక్తి సంబంధిత సమస్యలపై వైద్యులు కౌన్సెలింగ్ అందించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.



9వ ప్యాకేజీ పనులు పూర్తి చేయడంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ విఫలం

- సాగునీరు విడుదలపై సీఎం స్పందించాలి..

(బుగ్గ కృష్ణమూర్తి, ప్రజా తీర్పు, ఎల్లారెడ్డిపేట) సెప్టెంబర్ 26

తెలంగాణ రైతాంగానికి గుండెకాయ అయిన కాలేశ్వరం ప్రాజెక్టు లో అంతర్భాగమైన మల్కపేట తొమ్మిదవ ప్యాకేజీ పనులను ఆధునికరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఎల్లారెడ్డిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా 9వ ప్యాకేజీ నుంచి సిరిసిల్ల ప్రాంతంలోని 80వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా గత కెసిఆర్ ప్రభుత్వంలో ఒక్క రైతుకు చుక్క నీరు కూడా అందలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 32 నెలలుగా అధికారంలో ఉన్న నైన్త్ ప్యాకేజీ పనులను ఏమాత్రం పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 30న సిరిసిల్ల పర్యటనకు వస్తున్న నేపథ్యంలో మల్కపేట తొమ్మిదో ప్యాకేజీ పనులపై ప్రత్యేక చొరవ చూపి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందేలా సత్వర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల సాగునీటి సమస్యకు కీలకమైన 9వ ప్యాకేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ 9వ ప్యాకేజీ పనులను పూర్తి చేయలేకపోయిందని ఆయన విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు హోదాలో రేవంత్ రెడ్డ ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మల్కపేట రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించేందుకు9వ ప్యాకేజీ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటికీ ఆ హామీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. 9వ ప్యాకేజీ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 28న వీర్నపల్లి మండలంలో బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సెప్టెంబర్ 30న ముఖ్యమంత్రి సిరిసిల్ల జిల్లాకు రానున్న నేపథ్యంలో మల్కపేట రిజర్వాయర్ పనులపై స్పందించకుంటే బీజేపీ పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి, నాయకులు ఉడుగుల యాదగిరి, మద్దుల బుగ్గారెడ్డి, కిరణ్ నాయక్, దాసరి గణేష్, చందుపట్ల లక్ష్మారెడ్డి, శరత్‌రెడ్డి, ప్రకాష్, రంజిత్, సంజీవరెడ్డి, బాలగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, బాలకృష్ణ, దయాకర్‌రెడ్డి, నవీన్, తిరుపతి, నాగరాజు, లక్ష్మణ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



హరితహారం స్ఫూర్తి ఎక్కడ?.. పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు ఏమయ్యాయి

- మొక్కలకు నీళ్లివ్వరు..ా నిర్వహణ పట్టించుకోరు.. తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నా చర్యలు శూన్యం
- అన్ని వనాలు, క్రీడా ప్రాంగణాలపై సమగ్ర విచారణ జరపాలి: మెర్గు రాజు

మల్లంపల్లి, సెప్టెంబర్ 26(ప్రజా తీర్పు ప్రతినిధి న్యూస్):



మల్లంపల్లి మండలంలోని పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని బీఆర్ఎస్ నేత మెర్గు రాజు డిమాండ్ చేశారు. పల్లెల్లో పచ్చదనం పెంపు, ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం, యువతకు క్రీడా సౌకర్యాల కల్పన లక్ష్యంగా ఏర్పాటు చేసిన వసతులు ప్రస్తుతం సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా మారుతున్నాయని అన్నారు. మొక్కలకు నీరు అందక ఎండిపోతున్నా, వనాల్లో కలుపు మొక్కలు పెరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కొన్ని ప్రాంతాల్లో పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నాయనే ఆరోపణలు వస్తున్నా చర్యలు లేకపోవడం అందోళనకరమన్నారు. మండలంలోని ప్రతి పల్లె ప్రకృతి వనం, ప్రతి క్రీడా ప్రాంగణంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమగ్ర నివేదికను బహిర్గతం చేయాలని మెర్గు రాజు కోరారు. మొక్కలకు నిరంతరం నీటి సౌకర్యం కల్పించి వాటి సంరక్షణ చేపట్టడంతో పాటు క్రీడా ప్రాంగణాలను వినియోగానికి అనుకూలంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రజాధనంతో ఏర్పాటు చేసిన వసతులు ప్రజలకే ఉపయోగపడేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. "మొక్కలు నాటడమే కాదు.. వాటిని బతికించాలి. వనాలు, క్రీడా ప్రాంగణాలను కాపాడాలి. నిర్లక్ష్యంతో ప్రజా వసతులు పాడైపోకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలి" అని మెర్గు రాజు డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం 51% కేంద్ర ప్రభుత్వం 49% తెలంగాణ గనులకే కేటాయించాలి

- విప్లవ కార్మిక సంఘాల డిమాండ్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్)
సెప్టెంబర్ 26



మంచిర్యాల జిల్లా రాష్ట్ర ప్రభుత్వం వాటా 51% శాతం కేంద్ర ప్రభుత్వం వాటా 49% శాతం ఈక్విటీ వాటా ఉంది, కాబట్టి తెలంగాణలో ఉన్న గనులు తెలంగాణకే కేటాయించాలి విప్లవ కార్మిక సంఘాల డిమాండ్-16వ విడతలో 25 బొగ్గు గనుల వేలం 2026 సెప్టెంబర్ 17న ప్రారంభమైంది. వీటిలో 21 పూర్తిగా అన్వేషించినవి, 4 పాక్షికంగా అన్వేషించినవి కాగా, తెలంగాణతో పాటు 9 రాష్ట్రాల్లో ఈ బ్లాకులు ఉన్నాయి.

25 బొగ్గు బ్లాకుల వేలం.. కార్మికుల భవిష్యత్తుపై ఆందోళన

ప్రైవేటీకరణ దిశగా మరో అడుగు.. సింగరేణి హక్కులపై ప్రశ్నలు తెలంగాణ: దేశంలోని బొగ్గు వనరులను వాణిజ్యపరంగా వినియోగించేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ 16వ విడతలో 25 బొగ్గు గనుల వేలం ప్రక్రియను ప్రారంభించింది. తెలంగాణ సహా తొమ్మిది రాష్ట్రాల్లోని బొగ్గు బ్లాకులను వేలం పరిధిలోకి తీసుకురావడం బొగ్గు రంగంలో మరో కీలక పరిణామంగా మారింది. కేంద్ర ప్రభుత్వం బొగ్గు ఉత్పత్తి పెంపు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల పేరుతో వాణిజ్య బొగ్గు గనుల వేలాన్ని ముందుకు తీసుకెళ్తోంది. అయితే బొగ్గు గనుల వేలం వల్ల ప్రభుత్వ రంగ సంస్థలు, ముఖ్యంగా సింగరేణి భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం పడుతుంది? స్థానిక ప్రజలు, భూములు, పర్యావరణం, కార్మికుల ఉపాధి భద్రతకు ఎలాంటి హామీలు ఉంటాయి? అనే ప్రశ్నలు కార్మిక వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. 25 గనుల్లో 6 గనులు సీఎం,ఎస్,పి,చట్టం కింద, 19 గనులు,ఎం,ఎం,డి,ఆర్, చట్టం కింద వేలానికి ఉంచినట్లు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రైవేటు కంపెనీలు, కొత్త సంస్థలు, సాంకేతిక సంస్థలకు కూడా ఈ వేలంలో పాల్గొనే అవకాశం కల్పించారు. బొగ్గు సంపద ప్రజలదా.. ప్రైవేటు సంస్థలదా? అనే చర్చ మరోసారి తెరపైకి వస్తోంది. బొగ్గు ఉత్పత్తి పేరుతో గనులను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియలో కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, స్థానికుల ప్రయోజనాలు, పునరావాసం, పర్యావరణ పరిరక్షణకు స్పష్టమైన హామీలు ఇవ్వాలని కార్మిక సంఘాలు, ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సింగరేణి పరిధిలోని బొగ్గు బ్లాకుల విషయంలోనూ సంస్థ ప్రయోజనాలు, కార్మికుల హక్కులు కాపాడేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన విధానం ప్రకటించాలనే విప్లవ కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ యొక్క కార్యక్రమంలో టీ . మని రామ్ సింగ్, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, అంబాల మహేందర్, సింగరేణి కార్మిక సంఘం (ఎస్ జి కే ఎస్, రాష్ట్ర నాయకులు, ఎం . పోషమల్లు, శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గాని కార్మిక సంఘం (ఏఐఎఫ్టీయూ) రాష్ట్ర కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు



చదువే జీవితాన్ని మార్చుతుంది

సిఐ వెంకటేష్

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 26 (ప్రజా తీర్పు)

విద్యార్థులు జీవితంపట్ల సానుకూల దృక్పథం కలిగి ఉండాలి అని విధిని నిర్వర్తించడంతోపాటు బాధ్యత గుర్తెరగాలని ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ అన్నారు . శుక్రవారం ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రైషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పరిజ్ఞానం పెంచుకోవడంతోపాటు నైపుణ్యాలు వృద్ధి చేసుకోవాలనీ, మంచి మార్గంలో ప్రయాణం చేసి విద్యార్థులుఉన్నతులుగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు సామాన్య, పేద కుటుంబాలకు చెందినవారని తల్లిదండ్రులు కష్టపడి పిల్లలను చదివిస్తున్నారనీ, చెడు అలవాట్లకు బానిసై జీవితాలను దుర్భరం చేసుకోవద్దని, విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని ప్రణాళికతో శ్రమించి జీవితంలో విజయం సాధించాలన్నారు.తను వ్యవసాయ కుటుంబం నుండే వచ్చానని,చదువే జీవితాన్ని మార్చుతుందనీ, చదువును విడిచిపెట్టవద్దనీ అమ్మాయిలు కూడా అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. విద్యార్థులు, యువత మత్తును వీడాలని, టినేజీలో పక్కదారులు పట్టవద్దని కేసులు అయితే ఉద్యోగాలు రావని, జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. మార్కెట్ డిమాండ్ ను బట్టి చదివి ఉద్యోగాలు సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో డి.ఐ.ఇ.ఓ చెరుకు శరత్ కుమార్, ప్రిన్సిపల్ పద్మావతి, అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి వాసరవేణి పర్శరాములు, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణుప్రసాద్, జ్యాతోతు శ్రీనివాస్, గజ్జెల గంగాధర్, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, అగోలం గౌతమీ, బోధనేతర సిబ్బంది వినమల్ కుమార్, కనిమేని దేవేందర్, షాహినా సుల్తానా,నిఖిల్ పాల్గొన్నారు.



బోడుప్పల్‌లో ఘనంగా గణేష్ నిమజ్జనం - యువ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ లక్కీ డ్రా సందడి

- 11 రోజుల పూజల అనంతరం అంగరంగ వైభవంగా నిమజ్జనం.
- ఎలక్ట్రికల్ స్కూటీ, రేంజర్ సైకిల్, మిక్సీ బహుమతులతో భక్తుల్లో ఉత్సాహం.

మేడిపల్లి, సెప్టెంబర్ 26.(ప్రజాతీర్పు):

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ సర్కిల్ పరిధిలో బోడుప్పల్ చౌరస్తాలో యువ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. 11 రోజుల పాటు అంగరంగ వైభవంగా పూజలు అందుకున్న గణనాథుడికి భక్తులు విశేషంగా పాల్గొని సేవలు సమర్పించారు. ఉత్సవాల చివరి రోజు సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ లక్కీ డ్రాలో మొదటి బహుమతిగా ఎం. షరీఫ్ ఎలక్ట్రికల్ స్కూటీ, రెండవ బహుమతిగా కాంతాబాయ్ రేంజర్ సైకిల్, మూడవ బహుమతిగా ఆర్. విజయ మిక్సీ విజేతలకు అందజేశారు.బహుమతులు అందుకున్న విజేతలు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం గణనాథుడి నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. డప్పుల నాదం, భక్తి గీతాలతో భక్తులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ నిమజ్జన యాత్రను విజయవంతం చేశారు. యువ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఇదే విధంగా గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తూ భక్తులకు ఆనందాన్ని పంచుతున్నామని తెలిపారు. భక్తుల సహకారంతో ఈ ఏడాది ఉత్సవాలు మరింత విజయవంతంగా జరిగాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైసగాళ్ల శివ, చిన్నిగాళ్ల శ్రీకాంత్, ఎర్రమైసీగారి రాజు, దానగాళ్ల సురేష్, గడ్డం రాజు, పల్లెర్ల బాలకృష్ణ, చిన్నిగాళ్ల రజినీకాంత్, విష్ణు, శ్రీమదన్ తదితరులు పాల్గొన్నారు. అసోసియేషన్ సభ్యులు, స్థానిక యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



గణనాథుడి లడ్డూ వేలంలో రూ.2 లక్షలు.. వడ్త్యావత్ శ్రీరామ్ నాయక్ కుటుంబం సొంతం

- మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ చేతుల మీదుగా లడ్డూ అందజేత.

మేడిపల్లి, సెప్టెంబర్ 26: (ప్రజాతీర్పు)

చెంగిచర్ల క్రాంతి కాలనీ రోడ్డు నంబర్ 1, ప్లాట్ నంబర్ 4 (ఐమాక్స్ లైట్స్) వద్ద శ్రీ శ్రీ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడు తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలందుకున్నారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించడంతో పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఉత్సవాల ముగింపు సందర్భంగా గణనాథుడి లడ్డూ వేలం పాటను ఘనంగా నిర్వహించారు. భక్తులు, కాలనీ వాసుల సమక్షంలో నిర్వహించిన వేలం పాటలో వడ్త్యావత్ శ్రీరామ్ నాయక్--అంజమ్మ కుటుంబం రూ.2,00,000కు లడ్డూను దక్కించుకుంది. వడ్త్యావత్ శ్రీరామ్ నాయక్, అంజమ్మ దంపతుల కుమారుడు అరుణ్ కుమార్ నాయక్, కుమార్తెలు నందిని, మంజుల కుటుంబ సభ్యుల తరఫున వేలం పాటలో పాల్గొని లడ్డూను సొంతం చేసుకున్నారు. ఇదే సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రాలో సైకిల్‌ను కూడా వారు గెలుచుకున్నారు. అనంతరం మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ లడ్డూను వడ్త్యావత్ శ్రీరామ్ నాయక్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వడ్త్యావత్ శ్రీరామ్ నాయక్ కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. గణనాథుడి ఆశీస్సులతో వారి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. లడ్డూ వేలం పాట కార్యక్రమంలో భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.



ఐక్యత తో ముందుకెళ్లండి... నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది..

- సిద్దిపేట జిల్లా కుమ్మరి సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ..

సిద్దిపేట (26సెప్టెంబర్ ప్రజా తీర్పు)

సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంప్ కార్యాలయం లో నూతనంగా ఎన్నికైన కుమ్మరి జిల్లా కార్యవర్గం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ ని కలిసారు ఈ సందర్భంగా వారిని హరీష్ రావు అభినందించారు.. ఈ సందర్భంగా ఐక్యత తో ఉంది కలసి కట్టుగా సమాజ శ్రేయస్సు కు పాటు పడాలని వారికి సూచించారు, ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సత్కరించారు.. సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గం అధ్యక్షులు తరిగొప్పుల రామచంద్రం , అసోసియేట్ అధ్యక్షులు నాగపురి రమేష్, ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్, కోశాధికారి నాంపల్లి వెంకటేష్ , ఉపాధ్యక్షులు అనంతరం రఘుపతి,దుబ్బాక యాదగిరి, గోవిందారం సంతోష్, వడ్డేపల్లి యాదగిరి, బెక్కంటి సంపత్, ధర్పల్లి శ్రీనివాస్, కార్యదర్శి ఇంద్రపురి సుధాకర్, సహాయ కార్యదర్శి తిమ్మాపురం శేఖర్ ,సలహాదారు శనిగరం సత్యనారాయణ ,మరియు యూత్ విభాగం అధ్యక్షులు చేవెళ్ల గణేష్ ,ఉపాధ్యక్షులు గుమ్మడిదల సంపత్ ఉద్యోగ విభాగం అధ్యక్షులు నార్లపురం రాములు, వృత్తి విభాగం అధ్యక్షులు మాడపల్లి భూమయ్య మరియు సీనియర్ నాయకులు కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.



ధనియాలపాడు ఎంపీపీఎస్ పాఠశాలలో నూతన తరగతి గదుల ప్రారంభం

- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి ఇల్లందు ఏరియా జీఎం వి. కృష్ణయ్య

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) సెప్టెంబర్ 26

ధనియాలపాడు గ్రామంలోని ప్రభుత్వ ఎంపీపీఎస్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన తరగతి గదులను ఇల్లందు ఏరియా జీఎం శ్రీ వి. కృష్ణయ్య గారు, జీఎం సివిల్ శ్రీ ధనసరి వెంకటేశ్వర్లు గారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. నూతన తరగతి గదుల ప్రారంభానికి ముందు ఏరియా జీఎం శ్రీ వి. కృష్ణయ్య గారు, జీఎం సివిల్ శ్రీ ధనసరి వెంకటేశ్వర్లు గారు పూజా కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టారు. అనంతరం ఇరువురు కలిసి నూతన తరగతి గదులను ప్రారంభించారు. తరగతి గదులను పరిశీలించిన వారు, అవి చక్కగా, పరిశుభ్రంగా, విద్యార్థులకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం శ్రీ వి. కృష్ణయ్య గారు మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మంచి విద్యను అభ్యసించడం ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడంతో పాటు తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జీఎం సివిల్ శ్రీ ధనసరి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. తాను కూడా ఇదే ప్రాంతంలో విద్యనభ్యసించి, కష్టపడి చదువుకోవడం ద్వారా సింగరేణి సంస్థలో జీఎం స్థాయికి ఎదిగిన విషయాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ఇదే పాఠశాల నుంచి మరెందరో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపిస్తూ చదువుపై ఆసక్తి పెంచేలా ప్రోత్సహించాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో విద్యార్థుల విద్య కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏరియా జీఎం శ్రీ వి. కృష్ణయ్య గారు, జీఎం సివిల్ శ్రీ ధనసరి వెంకటేశ్వర్లు గారు, డీవైఎస్ఓ సివిల్ శ్రీ వినయ్ సాగర్ గారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు కూడా అధికారులను సత్కరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలకు అధికారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సివిల్ శ్రీ షాకీర్ ఖాన్, ఇతర అధికారులు, ఉద్యోగులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కృషి సఖిలకి శిక్షణ తరగతులు ముగింపు

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 26

మంచిర్యాల జిల్లా లో నూతనంగా నియమితులైన కృషి సంఖ్యలకు వ్యవసాయ శాఖ మరియు కెవికె వారు బెల్లంపల్లి కేవీకే బ నందు ఐదు రోజుల శిక్ష తరగతులు,నిర్వహించారునేటితో శిక్షణ తరగతులు ముగిసాయి ఈ కార్యక్రమం లో వారిని ప్రకృతి వ్యవసాయంలో మాస్టర్లుగా తీర్చిదిద్దారు. వారు తదుపరి ఈ క్వారి గ్రామంలో ఒక్కొక్కరు 60 నుంచి 65 మంది రైతులను ప్రకృతి వ్యవసాయం చేయడం తోడుంటూ వీరు నేర్చుకున్నది వారికి వివరిస్తూ గ్రామాన్ని ప్రకృతి వ్యవసాయ గ్రామంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ తెలిపారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి కె.వి.కె ప్రధాన శాస్త్రవేత్త మహేష్ రెడ్డి,కృషి సఖిలకు పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయం పైన శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంకేతిక ఏ డి ఏ గోపి, మరియు బెల్లంపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజా నరేందర్, చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు భానోత్ ప్రసాద్, మంచిర్యాల సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ మరియు కెవికె ఎక్టెన్షన్ సైంటిస్ట్ సాధ్వి, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం టెక్నికల్ ఏవో తరుణ్ పాల్గొన్నారు.శిక్షణ పొందిన క్రిషి సఖిలకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ సర్టిఫికెట్స్ అందజేశారు

రానున్న మూడు, నాలుగు సంవత్సరాలలో తెలంగాణలో 10 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు నా ఆకాంక్ష

రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సిద్దిపేట (25 సెప్టెంబర్ ప్రజా తీర్పు)



శనివారం రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ కె.హైమావతి తో కలిసి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో గల ఆయిల్ పేడ్ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించి ఫ్యాక్టరీ పనితీరును మరియు నీటి లభ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కామెంట్లు:- మంత్రిగా తొలి సంతకం నర్మెట్ట ఆయిల్ ఫ్యాన్ ఫ్యాక్టరీ నిర్మాణానికే చేసిన. అధికారుల కృషి వలన ఫ్యాక్టరీ త్వరగా నిర్మాణం పూర్తయింది. మార్చి నుండి ఇప్పటివరకు ఈ ఫ్యాక్టరీలో 70 వేల మెట్రిక్ టన్నుల గెలలను ప్రాసెస్ చేయడం జరిగింది. ఈ ఆయిల్ ఫ్యాక్టరీలో ఓఈఆర్ అధికంగా వచ్చి రైతులకు మంచి ఆదాయం వస్తుంది. ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభించినప్పుడు 12 వేల రూపాయల ధర టన్నుకు ఉండగా ఇప్పుడు 24 వేల రూపాయలకు పెరిగింది. దేశంలోనే అత్యాధునిక యంత్రాలతో నిర్మించిన నరమెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ తెలంగాణ రాష్ట్రానికి మణిహారం. రాష్ట్రం నడి మధ్యలో గుండెకాయ లాగా ఉండి అన్ని జిల్లాలకు సేవలను అందిస్తుంది. ఖమ్మం జిల్లా కూడా రాష్ట్రంలో ఒక మూలల్లో ఉండడం వల్ల పామాయిల్ రైతులకు అక్కడి ఫ్యాక్టరీలు రాష్ట్రం మొత్తానికి సేవలందించడం లేదు. పదివేల ఎకరాలు ఆయిల్ఫామ్ తోటల్ ఉన్న జిల్లాకు ఒక ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యం. ప్రస్తుతం 11 ఫ్యాక్టరీలు ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగంలో నిర్మాణంలో ఉన్నాయి. రిలయన్స్ సంస్థ కూడా తెలంగాణలో రిఫైనరీ తో కూడిన ఆయిల్ సన్ ఫ్యాక్టరీ నిర్మించేందుకు ముందుకు వచ్చింది. 10 లక్షల ఎకరాలతో దేశంలో సగానికి పైగా ఆయిల్ ఫామ్ తోటలు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లోనే ఉన్నాయి. 40 సంవత్సరాల క్రితం తోటల పెంపకం ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్లో ఆరు లక్షలు, మూడు, నాలుగు సంవత్సరాల క్రితం ప్రారంభమైన తెలంగాణలో నాలుగు లక్షల ఎకరాలలో పంట పండిస్తున్నారు. రానున్న మూడు, నాలుగు సంవత్సరాలలో తెలంగాణలో 10 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు జరగాలని నా ఆకాంక్ష. నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో రిఫైనరీ పనులు నడుస్తున్నాయి. వచ్చే సంవత్సరం నాటికి రిఫైనరీ పూర్తయి ఇక్కడే ఆయిల్ ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే గెలల పిప్పి నుండి నాలుగు వాట్ల యూనిట్ల విద్యుత్ను ఇక్కడే ఉత్పత్తి చేసి ఫ్యాక్టరీకి వాడుతున్నాం. ఇందులోనుండి వచ్చే మురుగునీటిని కూడా మళ్లీ శుద్ధి చేసి ఫ్యాక్టరీ అవసరాలకు వాడుతున్నాము. దానివలన చుట్టుపక్కల రైతులకు ఎలాంటి నష్టం జరగడం లేదు. ఈ సంవత్సరం వర్షాభావం వలన ఫ్యాక్టరీలో నీటి సమస్య తలెత్తడంతో జిల్లా కలెక్టర్ కె.హైమావతి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తపస్పల్లి రిజర్వాయర్ నుండి నీటిని పంపిణీ చేయించి ఫ్యాక్టరీకి పంపించారు. అందుకు జిల్లా కలెక్టర్ కు ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు. దేశంలో 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంటలు పండిస్తే మనకి విదేశీ మారకద్రవ్యం చాలా మిగులుతుంది. 44% ఇంపోర్టు డ్యూటీని అమలు చేసి ఆయిల్ ఫామ్ రైతులకు లబ్ధి చేకూర్చాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి. ఇప్పటికే రాష్ట్రంలోని ఎంపీల ద్వారా కేంద్రానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన, ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థిర అధిక ఆదాయాన్ని సమకూర్చే ఆయిల్ ఫామ్ తోటలను పండించేందుకు రైతులు అధికంగా ముందుకు రావాలి.

పధవి విరమణ పొందనున్న జీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 26



ఇల్లందు ఏరియా జీఎం కార్యాలయంలో శనివారం ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న జీఎం సివిల్ శధనసరి వెంకటేశ్వర్లు ఇల్లందు ఏరియా జీఎం వి. కృష్ణయ్య గారు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఏరియా జీఎం వి. కృష్ణయ్య మాట్లాడుతూ, సంస్థలోని వివిధ ఏరియాల్లో సివిల్ విభాగంలో ధనసరి వెంకటేశ్వర్లు అందించిన సేవలు అభినందనీయమని తెలిపారు. సుదీర్ఘకాలం సంస్థకు అంకితభావంతో సేవలందించిన ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ధనసరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఇల్లందు ఏరియాలో గతంలో పనిచేసినరోజులనుగుర్తుచేసుకుంటూ, తిరిగి ఇల్లందు ఏరియాకు రావడం ఆనందంగా ఉందని తెలిపారు. సంస్థలో పనిచేసే అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఫోటో జిఎం జాకీర్ హుస్సేన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామదాసు, డీజిఎం పర్సనల్ అజ్మీర తుకారం, డిజిఎంఐడి ప్రభాకర్ రావు, డీజీఎం ఈఎంఎం ఏరియా వర్క్ షాప్ నాగరాజు నాయక్ డీజిఎం ఫైనాన్స్ నాగలక్ష్మి, మరియు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు

సూర్యాపేట జిల్లా కలెక్టర్ భవన సముదాయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 26



ఈరోజు సూర్యాపేట జిల్లా కలెక్టర్ భవన సముదాయంలో సూర్యాపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ తరపున లీగల్ ఎయిడ్ క్లినిక్ సూర్యాపేట జిల్లా ఒకటవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శివరాం ప్రసాద్ గారు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఒకటవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శివరాం ప్రసాద్ మాట్లాడుతూ మానసిక వికలాంగులు, శారీరక వికలాంగులు న్యాయ సహాయం కోసం లీగల్ ఎయిడ్ క్లినిక్ సందర్శించి న్యాయ సహాయం పొందాలని కోరినారు. లిఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా సెక్రెటరీ ఎం భవ్య, సూర్యాపేట జిల్లా అదనపు పోలీస్ అధికారి భాస్కర్ రెడ్డి, సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తల్లమల్ల హసేన్, ప్యానెల్ న్యాయవాది దావుల వీరప్రసాద్, వయోవృద్ధుల వికలాంగుల సంక్షేమ జిల్లా అధికారి నరసింహారావు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



మేడ్చల్ మల్కాజ్గిరి మైనారిటీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ షఫీ

- నూతన బాధ్యతలు విజయవంతంగా నిర్వర్తించాలని కొలన్ హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు

కైసర్ నగర్, సెప్టెంబర్ 26, ప్రజా తీర్పు

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రటరీగా సయ్యద్ షఫీ నియమితులయ్యారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సయ్యద్ షఫీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి సయ్యద్ షఫీని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. మైనారిటీ వర్గాల సంక్షేమం, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు బయ్యని శివ, కుత్బుల్లాపూర్ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ ఖైమ్ పాషా, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, జలీల్ ఖాన్, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఎం.డి. షకీల్, ఎం.డి. ఫెరోజ్, షేక్ షరీఫ్, ఎం.డి. జబ్బర్, ఎం.డి. యాసీమ్, ఖయ్యామ్, అఫాన్, గౌస్ భాయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్యామ్, హన్మి రెడ్డి తదితర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

అనంతగిరి ముత్యాల పోచమ్మ దేవాలయం వార్షికోత్సవం

(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట)సెప్టెంబర్ 26

దేవాదాయ ధర్మదాయ శాఖఆధ్వర్యంలో జరిగే ఈ నెల సెప్టెంబర్ 27 తేదీ ఆదివారం రోజున అనంతగిరి ముత్యాల పోచమ్మ దేవాలయం 7వ వార్షికోత్సవం లో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ చెలుపూరి సత్తయ్య చార్యులు మరియు వైదిక నిర్వహకులు మహమ్మాయి దేవాలయ అర్చకులు (సిద్దిపేట)బ్రహ్మశ్రీ కొత్తపల్లి శంకరాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున వార్షికోత్సవంలో భాగంగా ఉదయం 6:00 నుండి జరిగే పంచామృతాల చేత గణపతి పూజ మరియు శ్రీ శ్రీ శ్రీ మహారుద్రహోమం , మహాచండిహోమం ,మహాశక్తిహోమం, పూర్ణహుతి నివేదన, మహాదాశీర్వచనము తో కార్యక్రమాలు ముగుస్తాయని ఇట్టి మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాలుగొని తీర్థ అన్న ప్రసాదలు స్వీకరించి అమ్మవారి కృపకుపాత్రులు కాగలరని ఆలయ ఈఓ మారుతీ రావు, చెర్మన్ కొలపూరి అంతగిరి, ఆలయ ఉద్యోగులు మరియు కార్యవర్గ సభ్యులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

- పటాన్‌చెరులో జర్నలిస్టు యూనియన్ ల నూతన కార్యవర్గాల ఏకగ్రీవ ఎన్నిక
- టీయూడబ్ల్యూజే-హెచ్ 143 అధ్యక్షుడిగా ధూళిపాళ్ల రాఘవరెడ్డి ప్రధాన కార్యదర్శిగా అంతారం మహేష్‌గౌడ్
- తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడిగా గోకర్ శేఖర్‌గౌడ్.. ప్రధాన కార్యదర్శిగా చింతల రామకృష్ణ
- ఐదు మండలాల జర్నలిస్టుల సమష్టి నిర్ణయం

పటాన్ చేరు, సెప్టెంబరు 26 ప్రజాతీర్పు ప్రతినిధి









జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, వృత్తిపరమైన హక్కుల పరిరక్షణకు పటాన్‌చెరు నియోజకవర్గ జర్నలిస్టులు మరో అడుగు ముందుకేశారు. నియోజకవర్గ పరిధిలోని జిన్నారం, గుమ్మడిదల, అమీన్‌పూర్, పటాన్‌చెరు, రామచంద్రాపురం ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు సమష్టిగా నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీయూడబ్ల్యూజే-హెచ్ 143 పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా ధూళిపాళ్ల రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అంతారం మహేష్‌గౌడ్ ఎన్నిక కాగా.. తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడిగా గోకర్ శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చింతల రామకృష్ణ ఎన్నికయ్యారు.

నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన జర్నలిస్టులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవులను అలంకారప్రాయంగా కాకుండా జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం బాధ్యతగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, అవసరమైన సందర్భాల్లో రాష్ట్ర, జిల్లా కమిటీల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యలు, హక్కుల పరిరక్షణ, సంక్షేమ అంశాల్లో అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. జర్నలిస్టుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేయడంతోపాటు, వృత్తిలో ఎదురయ్యే సమస్యలపై సమష్టిగా స్పందిస్తామని తెలిపారు. ప్రతి జర్నలిస్టు భాగస్వామ్యంతో యూనియన్ లను మరింత పటిష్టంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ నాయకులకు, జిల్లా కమిటీ నాయకులకు నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ జర్నలిస్టుల కోసం నిరంతరం అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐదు ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు నూతన కార్యవర్గాలకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను సమష్టిగా పరిష్కరించేందుకు నూతన నాయకత్వం కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిన్నారం, గుమ్మడిదల, అమీన్‌పూర్, పటాన్‌చెరు, రామచంద్రాపురం ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిది డైవర్షన్ పాలిటిక్స్

- 6 గ్యారంటీలు, 420 హామీలు గాలికి. కేసులు, విచారణల పేరుతో కాలయాపన
- బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 26



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ధైర్యసాహసాలకు ప్రతీక అయిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శనివారం కరీంనగర్లో జరిగిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ప్రవీణ్ రావు పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రావు ఐలమ్మ తెగువను, పోరాట పటిమను స్మరించుకుంటూనే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఎండగట్టారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను పూర్తిగా సైడ్ ట్రాక్ చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఎన్నో అవినీతి ఆరోపణలు చేసి, నేడు అధికారంలోకి వచ్చాక కేవలం కేసులు పెట్టి టైమ్ పాస్ రాజకీయం చేస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో వెలుగు చూసిన వివిధ కుంభకోణాలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా.. ఇప్పటివరకు తీసుకున్న చర్యలు శూన్యమని ఎద్దేవా చేశారు. ప్రభుత్వమే స్వయంగా కేసులను లేవనెత్తి, చివరకు సాధించింది ఏంటని ఆయన నిలదీశారు. ప్రధానంగా ఫోన్ ట్యాపింగ్, కాలేశ్వరం ప్రాజెక్టు , గొర్రెల స్కాం,ఈ-కార్ రేసింగ్ (ఫార్ములా ఈ), ఓఆర్ఆర్ టెండర్, తాజాగా కెసిఆర్ ఫార్మ్ హౌస్ భూముల గొడవ , 22 ఏ అంశాలపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో ఆ భగవంతుడికే ఎరుకని ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మూడేళ్లలో బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ సర్కార్ పెట్టిన కేసుల పురోగతిపై తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్, రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందాలు చేసుకుని కాలయాపన రాజకీయం చేస్తోందని ఘాటుగా విమర్శించారు. ఏ ఒక్క కేసులోనూ బీఆర్ఎస్ నేతలపై నేటి వరకు చర్యలు తీసుకోకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన హామీలపై చిత్తశుద్ధి లేదని, ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై చర్యలు తీసుకునే దమ్ము, ధైర్యం కాంగ్రెస్‌కు లేవని ఆయన స్పష్టం చేశారు. చాకలి ఐలమ్మ ప్రదర్శించిన చారిత్రక తెగువ, పోరాట స్ఫూర్తిని ఆయన గుర్తు చేశారు. నిరంకుశ శక్తులను ఎదిరించిన ఐలమ్మ ధైర్యంలో నూటికి ఒక్క పాళ్లు కూడా నేటి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిలో లేవని, ప్రజలను మభ్యపెట్టే డైవర్షన్ రాజకీయాలు మాని ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ నాయకులు

- ఆశీర్వాదించిన జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట సెప్టెంబర్ 26 ప్రజా తీర్పు ప్రతినిధి

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ఖానాపూరం మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన గడ్డం అశోక్ – పూల దంపతుల కూతురు కీర్తన నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ముంజాల రాజేందర్ గౌడ్ లు పాల్గొని చిన్నారి కీర్తన ను నిండు నూరేండ్లు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ బి న్యూస్ రిపోర్టర్ జలగం రమేష్, బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు రామగిరి యాదగిరి స్వామి, సురేష్ గౌడ్, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలను పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్

నర్సంపేట సెప్టెంబర్ 26 ప్రజా తీర్పు ప్రతినిధి

నర్సంపేట డివిజన్ లో ఇటీవల మృతి చెందిన గౌడ కుటుంబాల ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రమేష్ గౌడ్ గురువారం పరామర్శించడం జరిగింది.చెన్నారావు పేట మండ లం పాపయ్య పేట గ్రామానికి చెందిన మోకుదెబ్బ కమిటీ వరంగల్ జిల్లా సలహాదారులు,నర్సంపేట డివిజన్ గౌడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఐలుమల్లు గౌడ్,సమ్మయ్య గౌడ్, నారాయణ గౌడ్ ల మాతృ మూర్తి నర్సమ్మ గౌడ్ దశ దిన ఖర్మ కార్యక్రమం శనివారం జరిగింది. కీ.శే.నర్సమ్మ గౌడ్ చిత్ర పటానికి రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం నర్సమ్మ గౌడ్ కుమారులు ఐలుమల్లు గౌడ్, సమ్మయ్య గౌడ్, నారాయణ గౌడ్ లను పరామర్శించడం జరిగింది. అలాగే వరంగల్ కీర్తి నగర్ లో సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ అనారోగ్యంతో అకాల మరణం పొందడం జరిగింది.కీశే భాస్కర్ కుటుంబ సభ్యులను పరామ ర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాపయ్య పేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్,వరంగల్, హన్మకొండ మోకుదెబ్బ జిల్లాల అధ్యక్షులు గొపగాని వెంకట్ గౌడ్, తోటకూరి రాందాస్ గౌడ్,జిల్లా సలహాదారులు ధోనికెలా సారంగపాణి గౌడ్,మాచర్ల కొమ్ములు గౌడ్, చెన్నారావు పేట మండలం అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్,గిరగాని రవీందర్ గౌడ్,వేముల మొగిలి గౌడ్, గిరగాని శ్యామ్ గౌడ్,నాగేల్లి రాజు గౌడ్, ప్రభాకర్ గౌడ్, సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మంపేట ఎస్సీ కాలనీకి చెందిన సంఘీ కళ్యాణ్ , సంఘీ మురళి కుమారుడు, తెల్లవారుజామున 05:10 గంటలకు అనారోగ్యంతో మృతి చెందారు.

నర్సంపేట సెప్టెంబర్ 26 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ



కళ్యాణ్ కి కేవలం 23 సంవత్సరాల వయస్సు మాత్రమే. వరంగల్‌లోని ఒక రెస్టారెంట్‌లో వెయిటర్‌గా పనిచేస్తూ, తన కుటుంబాన్ని పోషించేవారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, వైద్యం పొందుతూ కుటుంబ బాధ్యతలను నిర్వర్తించేందుకు కష్టపడి పనిచేశారు. వారి కుటుంబం అత్యంత పేదరికంలో జీవిస్తోంది. సొంత ఇల్లు కూడా లేని ఈ కుటుంబానికి, ప్రస్తుతం కళ్యాణ్ అంత్యక్రియలు నిర్వహించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు కూడా లేవు. ఈ విషాద సమయంలో వారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కావున తిమ్మంపేట గ్రామ ప్రజలందరూ మానవత్వంతో స్పందించి, మీకు సాధ్యమైనంత ఆర్థిక సహాయం అందించి, ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి అండగా నిలవాలని మనవి చేస్తున్నాము. మీ చిన్న సహాయం కూడా వారికి ఎంతో విలువైన తోడ్పాటుగా నిలుస్తుంది. మనం అందరం కలిసి ఆ కుటుంబానికి ధైర్యం, భరోసా కల్పిద్దాం. ఆర్థిక సహాయం అందించదలచిన దాతలు: PhonePe / Google Pay: కు చేయగలరు. 9666080525 సంగి శ్రీను. ఆపదలో ఉన్న ఆ కుటుంబం మీ సహాయం కోసం ఎదురుచూస్తోంది. దయచేసి మీకు తోచినంత సహాయం చేసి స్పందించగలరు. తిమ్మంపేట గ్రామ ప్రజలు.



పోలంపల్లిలో ఘనంగా 'పోషణ్ మహా' కార్యక్రమం

- అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 26

తిమ్మాపూర్ మండలం పోలంపల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం 'పోషణ్ మాస్' ప్రోగ్రాంలో భాగంగా ప్రత్యేకంగా " పోషణ్ మహా" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మాట్లాడుతూ ఈ సంవత్సరం సెప్టెంబర్ 9 వ తేదీ నుండి అక్టోబర్ 8 వ తేదీ వరకు పోషణ్ మాస్ కార్యక్రమాలను ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. "మన అంగన్వాడి – మన బాధ్యత" అనే భావనతో అందరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సరైన పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. కేవలం పౌష్టికాహారమే కాకుండా, పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ శ్రీనివాస్, పోలంపల్లి గ్రామ సర్పంచ్ లావణ్య, నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ రవీందర్, సిడిపిఓ శ్రీలత, డాక్టర్ కుమార్, అంగన్వాడి సూపర్వైజర్ పద్మ, హైస్కూల్ హెచ్ఎం, ఉప సర్పంచ్‌లు, పోషణ్ అభియాన్ డిసి ప్రమీల, బీసీ ప్రణీత, సఖి కవిత, హెల్త్ సూపర్‌వైజర్, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పిల్లలు, కిశోర బాలికలు మరియు తల్లులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు జిల్లా ఎస్పీ నరసింహ

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 26



చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నల్ల కార్యాలయం ఆవరణలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కె. నరసింహ, ఐపీఎస్ గారు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ గారు అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన గొప్ప పోరాట యోధురాలని అన్నారు. సామాజిక అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం, జీవితంలో ఎదురైన ఎన్నో కష్టాలను ధైర్యంగా ఎదుర్కొన్న తీరు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఐలమ్మ గారి పోరాట పటిమ, ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఆమె చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఆర్ఐ జానయ్య, ఫింగర్‌ప్రింట్స్ ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, ఆర్ఎస్ఐ అన్వర్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

28న కరీంనగర్‌లో "శాతవాహన గ్రామీణ సంత"

- పోస్టర్ ను ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 26



పర్యావరణ పరిరక్షణ, వ్యాధుల నివారణ, ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా ఈనెల 28న కరీంనగర్లో గ్రామ భారతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న "శాతవాహన గ్రామీణ సంత" వాల్ పోస్టర్‌ను శనివారం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆవిష్కరించారు. విష రహిత ఆహార ఉత్పత్తిదారులు, చేతివృత్తుల వారు , వినియోగదారులకు పరస్పర తోడ్పాటును అందించే ఏకైక లక్ష్యంతో ఈ సంతను నిర్వహిస్తున్నట్టు గ్రామ భారతి బాధ్యులు తెలిపారు. సెప్టెంబర్ 28 సోమవారం ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల వరకు కరీంనగర్ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్లో ఈ సంత జరుగుతుందని తెలిపారు. ల మొత్తం 60 స్టాల్స్‌తో, అంచనాగా 1200 మంది వినియోగదారుల భాగస్వామ్యంతో ఈ సంత జరగనుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ వెంకటేశ్వర్లు, ఎఇ సతీష్‌తో పాటు శాతవాహన గ్రామీణ సంత రాష్ట్ర, జిల్లా కార్యకర్తలు జిన్నా సత్యనారాయణ రెడ్డి, రఘురాం రెడ్డి, నాల్యా మడుగుల శంకరయ్య, గాలిపెల్లి నాగేశ్వరరావు, కూర్మాచలం మునీందర్, గొల్లే తిరుపతి, క్యాస మధు, సంపత్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు

- విశ్వకర్మ పట్టణ మాజీ అధ్యక్షులు దేవోజు సదానందం

నర్సంపేట సెప్టెంబర్ 26 ప్రజా తీర్పు ప్రతినిధి



కుల మతాలకు అతీతంగా తెలంగాణ తెగువ ను ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీర వీరవనిత చాకలి ఐలమ్మ బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజల కొరకు చేయూతగా భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కొరకు పెత్తందారు వ్యవస్థ పైన పోరాడి కొట్లాడిన సాధించిన వీర వనిత చాకలి ఐలమ్మ ఆమె పోరాట పటిమ నేటి తరానికి ఆదర్శమని ఆమె అడుగుజాడల్లో ముందుకు వెళ్లాలని చాకలి ఐలమ్మ కి స్ఫూర్తి నలవాలని మాట్లాడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షులు కొల్లూరి లక్ష్మీనారాయణ సొసైటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్ రజక సంఘం బాధ్యులు పొదిళ్ల మొగిలి గుడి కందుల సదానందం రావుల రమేష్ పున్నం రాజు వావిళ్ళ ఈశ్వర్ గడ్డమీది బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

నర్సంపేటలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం : డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డిలి

నర్సంపేట రూరల్, సెప్టెంబర్26, ప్రజా తీర్పు ప్రతినిధి:



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలో ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబాటు చేసిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని, ఆమె స్ఫూర్తితో నేటి తరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ?అణగారిన వర్గాల హక్కుల కోసం, సమాజంలో సమానత్వం కోసం ఐలమ్మ చూపిన తెగువ ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ జూలూరు రోజా రాణి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు జూలూరు మనీష్ గౌడ్, అబోతు రాజు, సీనియర్ నాయకులు సుంకరి రవీందర్ రెడ్డి, బాల్నే జగన్, పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, చేను నరేష్, బానోతు రాజేందర్, చిలువేరు అన్వేష్, సామల ప్రవీణ్ కుమార్, ఆముదాల రమేష్, నూనె రంజిత్ తదితర బీజేపీ శ్రేణులు, మహిళా మోర్చా, యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020